తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి: 03 సంచిక: 89 హైదరాబాద్ సంపాదకులు గున్నాల అనిల్ రెడ్డి 30 మంగళవారం సెప్టెంబరు 2025 పేజీలు: 12 వెల: రూ. 6/-

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ‘సుపరిపాలన మా వారసత్వం

**జీఎస్టీతో దేశానికి రూ. 2.5 లక్షల కోట్ల పన్నుల ఆదా!’**
**“అవినీతిని తరిమికొట్టాం!**
**కేవలం సేవ కోసమే మా ప్రభుత్వం నిలబడింది**
**అధికారం మా లక్ష్యం కాదు.**
**స్వదేశీని ప్రతి దుకాణంలో నిలబెట్టండి!”**
**బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ దిశానిర్దేశం.**

2



## విజయ్ వర్సెస్ పోలీసులు

**ఎఫ్ఐఆర్... అసలు నేరం ఏమిటి?**
**తొక్కిసలాట వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ ప్రదర్శన ఆరోపణలు!**
**కరెంట్ కోతపై అబద్ధాలు,**
**కోర్టుకెక్కిన టీవీకే...**
**తమిళ రాజకీయాల్లో కుట్ర కోణంపై చర్చ**

2



## పూల పండుగకు ప్రపంచ పట్టాభిషేకం

**బతుకమ్మపై రెండు గిన్నిస్ రికార్డులు!**
**భూమ్మీద వాలిన 63 అడుగుల స్వర్గపు బతుకమ్మ**
**1354 గొంతులు, ఒకే తాళం**
**అతిపెద్ద జానపద నృత్యం**

3



## పైరసీకి ‘శాటిలైట్’ అస్త్రం

**పైరసీ మాఫియా అరెస్టు**
**3,700 కోట్లు సినీ పరిశ్రమకు గండి కొట్టిన సైబర్ మాఫియా**
**ముఠా వెనుక బెట్టింగ్ యాప్!**
**ఈసీ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేసిన అశ్విన్ కుమార్**
**సీపీ సీవీ ఆనంద్**



4




# గులాబీ ముళ్లు ?

## జూబ్లీహిల్స్‌లో గులాబీ ‘ముళ్ళు’

### సిట్టింగ్ సీటులో అలకలు
### అభ్యర్థి ప్రకటన తర్వాతే అసలు చిక్కు
### అలకబూనిన ఆశావహులు
### విజయావకాశాలపై ప్రభావం తప్పదా?
### కేటీఆర్ సయోధ్య ప్రయత్నాలు...ట్రాక్‌లోకి రాని నేతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29,** దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బీఆర్ఎస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో, అన్ని పార్టీల కంటే ముందుగానే మాగంటి సునీతకు టికెట్ కన్ఫర్మ్ చేసింది. దివంగత నేత భార్యకు అవకాశం ఇవ్వడం ద్వారా సెంటిమెంట్ కలిసి వస్తుందని, స్థానిక కేడర్ మద్దతు లభిస్తుందని పార్టీ అంచనా వేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే పార్టీ డివిజన్ల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఇన్‌చార్జ్‌లుగా నియమించింది.అయితే, బీఆర్ఎస్ వ్యూహానికి అభ్యర్థి ప్రకటన తర్వాతే అంతర్గత అసంతృప్తులు అడ్డుపడుతున్నాయి. టికెట్ ఆశించి భంగపడిన కీలక నేతలు అలకపాన్పు ఎక్కి, పార్టీ డివిజన్ సమావేశాలకు ముఖం చాటేస్తున్నారు. పార్టీలో ‘గులాబీ ముళ్ళు’ గట్టిగా గుచ్చుకుంటున్నాయని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

పి. విష్ణువర్ధన్ రెడ్డి గతంలో ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా పనిచేశారు. ఈసారి టికెట్ బలంగా ఆశించారు. టికెట్ దక్కకపోవడంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కేటీఆర్ మద్దతు కోరినా, ఆయన దూరం పాటించడం అనుమానాలకు తావిస్తోంది.

రావుల శ్రీధర్ రెడ్డి మాగంటి మరణం తర్వాత నియోజకవర్గంలో చురుకుగా పర్యటించారు, టికెట్ ఆశించారు. సునీతకు టికెట్ కన్ఫర్మ్ అయ్యాక నియోజకవర్గంలో కనిపించడం లేదు. మాగంటి వజ్రనాథ్ దివంగత గోపీనాథ్ అన్న. స్వయంగా టికెట్ కోసం ఫ్లెక్సీలు, పోస్టర్లతో ప్రచారం చేసుకున్నారు. సునీతకు టికెట్ రావడంతో అలిగినట్లు ప్రచారం జరిగినా, తాజాగా కేటీఆర్‌ను కలవడానికి రావడం కొంత సయోధ్యకు సంకేతం. ఈ అసంతృప్తులు, వర్గపోరు

మిగతా 2లో

**విదేశీ సినిమాలపై**
## 100% సుంకం
**ట్రంప్ సంచలన నిర్ణయం**
**భారతీయ చిత్రాలపై పెనుభారం**



2

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రపంచ వాణిజ్య రంగంలో ప్రకంపనలు సృష్టించే నిర్ణయం ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మితమయ్యే అన్ని చలనచిత్రాలపై 100 శాతం సుంకం విధించనున్నట్లు ఆయన హెచ్చరించారు.

**బిష్ణోయ్ గ్యాంగ్‌కు**
## కెనడా షాక్
**‘ఉగ్రవాద సంస్థ’గా ప్రకటన**



2

## గ్రామ స్వరాజ్య సమరం

**ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఖరారు!**
**సర్పంచ్ ఎన్నికల అనంతరం నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలు**
**1.12 లక్షల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు**
**అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ**
**12,733 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో పోలింగ్**
**ఎంపీటీసీ, జడ్పీటీసీకి రెండు విడతలు.**
**ఎస్ఈసీ రాణి కుముదిని ప్రకటన**




హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తెరలేచింది. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం) ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమగ్ర షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సోమవారం విడుదల చేసింది.మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, ఎన్నికలు ఐదు దశల్లో పూర్తి

మిగతా 3లో

## వరద బాధలు

**మూసీ వరద అనంతర విలయం తగ్గిన ఉధృతి.. వీడని బురద, దుర్గంధం!**
**వంతెనల పటిష్టతపై జీహెచ్ఎంసీ ఆందోళన**
**35 వేల క్యూసెక్కుల ప్రవాహం**
**మూసీ ఉగ్రరూపం వెనుక జంట జలాశయాలు ??**

**హైదరాబాద్ సెప్టెంబర్ 29:**భారీ వర్షాల కారణంగా ఉస్మాన్‌సాగర్ (12 గేట్లు), హిమాయత్‌సాగర్ (9 గేట్లు) జంట జలాశయాల నుంచి దాదాపు 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు ఒకేసారి మూసీ నదిలోకి విడుదల కావడంతో నది ఉగ్రరూపం దాల్చింది. సాలార్‌జంగ్ మ్యూజియం వద్ద వంతెన పైనుంచి చూస్తే చిన్న కాలువలా కనిపించే మూసీ, శనివారం నాటి ఈ భారీ ప్రవాహం కారణంగా ఉగ్రరూపం దాల్చింది. ఈ ప్రభావం బాపూఘాట్ నుంచి ముసారాంబాగ్ వరకు తీవ్రంగా కనిపించి, లోతట్టు ప్రాంతాలైన మూసానగర్, రసూల్‌పురా, వినాయక వీధి, శంకర్‌నగర్లలో వందల ఇళ్లు నీట మునిగాయి.

**కాలనీల్లో పేరుకుపోయిన బురద, దుర్గంధం**



మూసీ వరద ప్రవాహం ఆదివారం నాటికి తగ్గుముఖం పట్టి, కనుమరుగైన కింది వంతెన మళ్లీ కనిపించినప్పటికీ, పరిసర కాలనీల ప్రజలకు వరదానంతర బాధలు తప్పలేదు.

పారిశుధ్య యుద్ధం: వరద తగ్గిన అనంతరం లోతట్టు ప్రాంతాలు పూర్తిగా

మిగతా 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

## విదేశీ సినిమాలపై 100% సుంకం

**వాషింగ్టన్, డీసీ:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రపంచ వాణిజ్య రంగంలో ప్రకంపనలు సృష్టించే నిర్ణయం ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మితమయ్యే అన్ని చలనచిత్రాలపై 100 శాతం సుంకం విధించనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే, భారతీయ, తెలుగు సినీ పరిశ్రమలకు చెందిన చిత్రాలతో సహా అమెరికన్ మార్కెట్‌లో విడుదలయ్యే విదేశీ చిత్రాలన్నీ భారీ ఆర్థిక భారాన్ని ఎదుర్కోనున్నాయి.

**హాలీవుడ్ తరలింపుపై ట్రంప్ ఆగ్రహం**

ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ఈ ప్రకటన చేశారు. అమెరికా నుంచి సినిమా నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యంగా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలు అందిస్తున్న పన్ను ప్రోత్సాహకాల కారణంగా హాలీవుడ్ స్టూడియోలు విదేశాలకు తరలిపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు."ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి... అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధిస్తాను," అని ట్రంప్ స్పష్టం చేశారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినీ పరిశ్రమకు 'జాతీయ ముప్పు' ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికన్ సినిమా పరిశ్రమను పునరుద్ధరించి, మళ్లీ దేశంలోనే చిత్రీకరణ జరగాలనేది ఈ నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

**తెలుగు, భారతీయ చిత్రాలపై తీవ్ర ప్రభావం**

ట్రంప్ ప్రకటించిన ఈ సుంకం భారత్‌తో సహా ప్రపంచ సినిమా మార్కెట్‌పై భారీ ప్రభావం చూపనుంది. అమెరికాలో బలమైన మార్కెట్ కలిగి ఉన్న తెలుగు, భారతీయ చిత్రాలకు ఈ 100% పన్ను అత్యంత నష్టం కలిగించనుంది.

**ఖర్చు రెట్టింపు:** అమెరికాలో సినిమా విడుదల చేయాలంటే ఇకపై పంపిణీదారులు అదనంగా వంద శాతం పన్ను చెల్లించాల్సి వస్తుంది. ఇది ఓవర్‌సీస్ మార్కెట్‌లో చిత్రాల లాభదాయకతను దారుణంగా దెబ్బతీస్తుంది.

**తెలుగు సినీ పరిశ్రమకు సవాలు:** తెలుగు చిత్రాలకు అమెరికా అతిపెద్ద విదేశీ మార్కెట్ కావడంతో, ఈ నిర్ణయం తెలుగు సినీ పరిశ్రమకు ఒక పెద్ద ఆర్థిక సవాలుగా మారే అవకాశం ఉంది.

**ఫార్మా, ఇతర ఉత్పత్తులపై సుంకాల కొనసాగింపు**

సినిమాలతో పాటు, ట్రంప్ తన పూర్వపు వాణిజ్య విధానాలను పునరుద్ఘాటిస్తూ, భారతీయ ఫార్మా ఉత్పత్తులపై కూడా అక్టోబర్ 1 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. భారత్ నుంచి ఏటా 10 బిలియన్ల విలువైన ఫార్మా ఎగుమతులు జరుగుతున్న విషయం తెలిసిందే. భారీ ట్రక్కులు, కిచెన్ క్యాబినెట్‌లు వంటి ఇతర వస్తువులపై 50 శాతం సుంకం విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ట్రంప్ తరచుగా తీసుకునే ఈ విధమైన సుంకాల నిర్ణయాలు ప్రపంచ వాణిజ్యంపై, ముఖ్యంగా అమెరికా-భారత్ వాణిజ్య సంబంధాలపై తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయి.

## బిష్ణోయ్ గ్యాంగ్‌కు కెనడా షాక్:

ఢిల్లీ: కెనడా ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్ బిష్ణోయ్ గ్యాంగ్‌పై సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. ఆ ముఠాను అధికారికంగా ఉగ్రవాద సంస్థ గా ప్రకటించింది. ఈ మేరకు కెనడా ప్రభుత్వం పబ్లిక్ సేఫ్టీ మినిస్టర్ గ్యారీ ఆనంద్ సంగారి ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**క్రిమినల్ కోడ్ కింద బిష్ణోయ్ గ్యాంగ్**

'ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే హింస, ఉగ్రవాద చర్యలకు కెనడాలో చోటు లేదని' ప్రభుత్వం తమ ప్రకటనలో స్పష్టం చేసింది. కెనడియన్ 'క్రిమినల్ కోడ్' కింద బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చినట్లు గ్యారీ ఆనంద్ సంగారి ప్రకటించారు. ప్రస్తుతం కెనడా క్రిమినల్ కోడ్ కింద మొత్తం 88 ఉగ్రవాద సంస్థలు జాబితా చేయబడ్డాయి.

సంగారి మాట్లాడుతూ, బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవడం ద్వారా, సమాజంలో భద్రతను నిర్ధారించడానికి మరియు వారి నేరాలను అరికట్టడానికి సమర్థవంతమైన అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

**ఆస్తుల జప్తు, ప్రవేశాలపై నిషేధం**

ఈ ముఠాను ఉగ్రవాద జాబితాలో చేర్చడం వలన కెనడియన్ చట్టపరమైన సంస్థలకు అనేక అధికారాలు లభిస్తాయి:

**ఆస్తుల స్తంభన/స్వాధీనం:** క్రిమినల్ కోడ్ ప్రకారం, కెనడాలోని బిష్ణోయ్ ముఠాకు చెందిన ఆస్తులు, వాహనాలు, డబ్బును స్వాధీనం చేసుకునే లేదా స్తంభింపజేసే అవకాశం ఉంటుంది.

**చట్టవిరుద్ధం:** విదేశాల్లో కూడా ఎవరైనా ఈ ఉగ్రవాద సంస్థ ఆస్తులతో సంబంధం కలిగి ఉండడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది.

**ప్రవేశంపై నిషేధం:** ఇమ్మిగ్రేషన్, సరిహద్దు అధికారులు కెనడాలోకి ప్రవేశం కల్పించేందుకు లేదా తిరస్కరించేందుకు ఈ జాబితాను ఉపయోగించుకునే అధికారం ఉంటుంది.

**హత్యలు, దోపిడీలతో భయానక పరిస్థితులు**

కెనడియన్ ప్రభుత్వం ప్రకారం, బిష్ణోయ్ గ్యాంగ్ దేశంలోని పలు ప్రాంతాల్లో చురుగ్గా ఉంది. ఈ ముఠా హత్యలు, కాల్పులు, దోపిడీలు, బెదిరింపులు వంటి చర్యలకు పాల్పడుతూ భయానక పరిస్థితులు సృష్టిస్తోంది. ముఖ్యంగా ప్రముఖులు మరియు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఆయా సమాజాల్లో అభద్రతా వాతావరణాన్ని సృష్టిస్తున్నట్లు ప్రభుత్వం ఆరోపించింది.బిష్ణోయ్ ముఠాను ఉగ్రవాద జాబితాలో చేర్చడం వల్ల కెనడియన్ భద్రత, నిఘా విభాగాలు నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. కెనడాలోని ప్రతి పౌరుడికి వారి ఇంట్లో, సమాజంలో సురక్షితంగా ఉండే హక్కు ఉందని ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

## గులాబీ 'ముళ్ళు'

పార్టీ విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. టికెట్ దక్కని నేతలు, వారి అనుచరులు పూర్తిగా సహకరించకపోతే, అది సునీత గెలుపుపై ప్రతికూలతను సృష్టించవచ్చు. అధికార కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత తమకు అడ్వాంటేజ్ అవుతుందని గులాబీ నేతలు లెక్కలు వేసుకుంటున్నా, అంతర్గత కలహాల వల్ల ఆ ప్రయోజనం దెబ్బతినే అవకాశం ఉంది. గెలుపు గ్యారంటీ ఉంది కాబట్టే పోటీలు పడుతున్నారని అధిష్టానం లైట్ తీసుకుంటుందా, లేక కఠిన చర్యలకు ఉపక్రమిస్తుందా అనేది కీలకం.అలకబూనిన నేతల విషయంలో పార్టీ అధిష్టానం చురుకుగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. కటీఆర్ స్వయంగా గోపీనాథ్ కుటుంబానికి అండగా ఉంటానని, మాగంటి కూతుళ్లు తనకు రాఖీ కట్టారని గుర్తు చేస్తూ కార్యకర్తలకు సూచన చేశారు. విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి వంటి కేటీఆర్‌కు సన్నిహితంగా ఉండే నేతలను నచ్చజెప్పి తిరిగి పార్టీ తరఫున క్రియాశీలం చేయాలని భావిస్తున్నారు.

**వజ్రనాథ్‌తో భేటీ:** గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ కేటీఆర్‌ను కలవడం, సయోధ్య దిశగా సానుకూల పరిణామంగా కేడర్ భావిస్తోంది.త్వరలోనే ఈ అలకల వ్యవహారాల్ని సెట్ చేస్తామని బీఆర్ఎస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అయితే, టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కేవలం తాత్కాలికంగానే సర్దుకుంటారా, లేక పూర్తిగా ట్రాక్‌లోకి వచ్చి సునీతకు అండగా నిలుస్తారా అనేది పొలిటికల్ పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున, అధిష్టానం ఈ అంతర్గత సమస్యలను ఎంత వేగంగా, ప్రభావవంతంగా పరిష్కరిస్తుందనే దానిపైనే జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా విజయం ఆధారపడి ఉంటుంది.

## వరద బాధలు

బురద, వ్యర్థాలతో నిండిపోయాయి. జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీలు, టిప్పర్లు, వందలాది మంది సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి రోడ్లను శుభ్రం చేశారు. పురానాపూల్, చాదర్‌ఘాట్ వంతెనల పక్కనున్న ఆలయాల్లో కూడా వ్యర్థాలు పేరుకుపోయాయి.

**దుర్గంధం సమస్య:** వ్యర్థాలను తొలగించినప్పటికీ, దుర్గంధం మాత్రం ఇంకా ఆయా కాలనీలను వీడలేదు. ఎండలు కాస్తే గానీ మురుగు వాసన పోదని జీహెచ్ఎంసీ పేర్కొంది. అప్పటి వరకు వరద బాధిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వెల్లడించింది.

**నిత్యావసరాల కొరత:** మూసానగర్, రసూల్‌పురా, కమలానగర్, అంబేడ్కర్ నగర్‌లోని ప్రజలు నిత్యావసరాలు, తాగునీటి సమస్య ఉందని వాపోయారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు అల్పాహారం, భోజనం, తాగునీటిని అందించారు.

**దెబ్బతిన్న వంతెనలు, రోడ్లు: రాకపోకల పునరుద్ధరణ ?**

వరద ఉద్ధృతి కారణంగా నగరంలోని ప్రధాన వంతెనలు, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి, రాకపోకలపై ప్రభావం చూపాయి.

**వంతెనలకు నష్టం:** చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనల రక్షణ గోడలు కొట్టుకుపోయాయి. బ్రిడ్జిలపై ఉండే తారు రోడ్డు బీటలు వారింది.

రాకపోకలపై నిషేధం: ఈ వంతెనలపై వాహనాల రాకపోకలకు అనుమతించే ముందు, పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది.

**పునరుద్ధరించిన మార్గాలు:** నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు, గౌరెల్లి వంతెన, మంచిరేవుల కాజ్‌వేలపై యథావిధిగా రాకపోకలు మొదలయ్యాయి. ఎంజీబీఎస్ (బస్ స్టేషన్) పరిసరాలను శుభ్రం చేసి కార్యకలాపాలను పునరుద్ధరించారు. దీంతో కాచిగూడ, కోఠి రోడ్లు కిక్కిరిసిపోయాయి.

**మూసీ ఒడ్డున భవనాలకు ముప్పు:** పటిష్టతపై త్వరలో నిర్ణయం

మూసీ నది ఒడ్డున ఉన్న పలు భవనాలపై అధికారులు దృష్టి సారించారు. వరద ఉధృతి వాటి పునాదులను దెబ్బతీసి ఉండవచ్చనే అనుమానం రేకెత్తుతున్న నేపథ్యంలో, ఆ భవనాల పటిష్టతను పరిశీలించే విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో నష్టాన్ని నివారించడానికి ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.

## విజయ్ వర్సెస్ పోలీసుల

**తమిళనాడు:** నటుడు మరియు టీవీకే (తమిళగ వెట్రి కజగం) అధినేత విజయ్ ప్రచార ర్యాలీలో కరూర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తమిళనాడు రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, టీవీకే అధినేతపై చేసిన సంచలన ఆరోపణలు వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి.

**'రాజకీయ శక్తి' ప్రదర్శనే కారణమా?**

తమిళనాడు పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో విజయ్‌పై చేసిన ఆరోపణలు కేవలం నిర్లక్ష్యం పరిధిని దాటి, ఉద్దేశపూర్వక చర్యల వైపు వేలు పెడుతున్నాయి.పోలీసుల ప్రధాన ఆరోపణలు... ఎఫ్ఐఆర్‌లో స్పష్టం చేసిన ఉద్దేశం నాలుగు గంటల ఆలస్యం (సాయంత్రం 5 బదులు రాత్రి 7 గంటలకు రావడం) "విజయ్ తన రాజకీయ బలాన్ని చాటుకోవడానికి ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారు." కవలం 10 వేల మందికి అనుమతి, కానీ అంతకుమించి జనం పోగవడం: ఆలస్యం వల్ల ప్రజల్లో అనవసరమైన అంచనాలు పెరగడం తొక్కిసలాటకు దారితీసింది.

అనుమతి లేని రోడ్ షోలు, ట్రాఫిక్‌కు అంతరాయం: ప్రణాళిక లేకుండా బస్సు ఆగడం, ప్రజలను నియంత్రించడంలో విఫలం కావడం.

టీవీకే కార్యకర్తలు బారికేడ్‌లు తొలగించడం: తొక్కిసలాట లాంటి విపత్తులను నివారించడానికి పోలీసులు చేసిన ఏర్పాట్లను ఉల్లంఘించడం. ఈ ఆరోపణలు, విజయ్‌పై సాధారణ నిర్లక్ష్యం కేసు కాకుండా, తన రాజకీయ బలాన్ని ప్రదర్శించడానికి ఉద్దేశపూర్వకంగా జన నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినట్లు సూచిస్తున్నాయి. ఈ వ్యవహారం నటుడి రాజకీయ ప్రయాణంలో తొలి పెద్ద న్యాయపరమైన సవాలుగా మారింది.

**విద్యుత్ వివాదం: నిజమెంత?**

తొక్కిసలాట సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడమే ప్రమాదానికి కారణమనే ఆరోపణలపై అధికారిక వివరణ వచ్చింది.

**టీఎన్ఈబీ స్పందన:** విజయ్ మాట్లాడుతున్నప్పుడు ప్రజల భద్రత కోసం తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను ఆపాలని టీవీకేనే కోరిందని, అయితే ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామని చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు.

**జిల్లా కలెక్టర్ వివరణ:** ఘటన జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని, టీవీకే ఏర్పాటు చేసిన జనరేటర్లలో సమస్య కారణంగానే లైట్లు మసకబారాయని వివరణ ఇచ్చారు.

దీంతో, విద్యుత్ సరఫరా ఆగిపోయిందనే టీవీకే వర్గాల ఆరోపణలు నిరాధారమైనవని తేలిపోయింది.

**రాజకీయ కోణం: 'కుట్ర' ఆరోపణలతో హైకోర్టుకు**

ఈ ఘటనపై తమిళనాట రాజకీయ దుమారం రేగింది. టీవీకే మరియు డీఎంకేలు పరస్పరం విమర్శించుకుంటున్నాయి.

**టీవీకే ఆరోపణ:** కరూర్ ఘటన వెనుక డీఎంకే కుట్ర ఉందని టీవీకే బహిరంగంగా ఆరోపించింది. విజయ్ ర్యాలీలు ఇతర జిల్లాల్లో (మధురై, తిరుచ్చి, నాగపట్నం) ఎటువంటి సమస్య లేకుండా జరిగాయని, కేవలం కరూర్‌లోనే ఇలా జరగడం వెనుక కుట్ర కోణం ఉందని టీవీకే న్యాయవాది అరివళగన్ వాదించారు.

**న్యాయ పోరాటం:** కుట్ర కోణంపై దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని లేదా సీబీఐకి కేసును అప్పగించాలని కోరుతూ టీవీకే మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**డీఎంకే వైఖరి:** టీవీకే ఆరోపణలను డీఎంకే ఖండించింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, దీన్ని రాజకీయం చేయదలుచుకోలేదని డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా పేర్కొన్నారు.ప్రమాదంపై దర్యాప్తు ఒకవైపు జరుగుతుండగా, మరోవైపు ఈ ఘటనను రాజకీయంగా ఉపయోగించుకోవడానికి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోషల్ మీడియాలో వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ తొక్కిసలాట ఘటన, టీవీకే అధినేత విజయ్ రాజకీయ ప్రస్థానంలో తొలి పెద్ద మలుపుగా పరిగణించవచ్చు. కోర్టులో టీవీకే లేవనెత్తిన 'కుట్ర' కోణంపై న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి

## 'సుపరిపాలన మా వారసత్వం

**ఢిల్లీ:**బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం యొక్క మౌలిక సిద్ధాంతాన్ని ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి గట్టిగా వినిపించారు. తమ ప్రభుత్వం యొక్క పాలనా మంత్రం 'అభివృద్ధి, వారసత్వం' అని స్పష్టం చేశారు."బీజేపీ ప్రభుత్వం అధికారం కోసం కాదు, సేవ కోసం ఉంది. మా పార్టీ, మా ప్రభుత్వం దేశం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చింది."

**నిర్ణయాత్మక పోరాటం:** అవినీతికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటం చేసి, దేశాన్ని మోసాల నుంచి, భారీ కుంభకోణాల నుంచి విముక్తం చేశామని గట్టిగా చెప్పారు.

**పార్టీ కార్యాలయాల స్ఫూర్తి:** పార్టీ కార్యాలయాలు కేవలం భవనాలు కావని, ఈ సేవ భావనను సజీవంగా ఉంచే కేంద్రాలుగా పనిచేస్తాయని మోదీ అన్నారు.

**ఆర్థిక అస్త్రం: జీఎస్టీ 2.0 తో సామాన్యుడికి బడ్జెట్ భరోసా**

ప్రభుత్వం సామాన్య ప్రజల పొదుపును పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించిందని మోదీ గణాంకాలతో వివరించారు. ఈ ప్రయోజనాలను సామాన్య ప్రజలకు చేరేలా చూడాలని పార్టీ కార్యకర్తలకు ముఖ్యమైన ఆదేశం ఇచ్చారు."2014తో పోలిస్తే ఇప్పుడు సామాన్య కుటుంబాలకు ఏడాదికి రూ. 20 వేల వరకు ఆదా అవుతుంది. ఇదే మా జీఎస్టీ 2.0 సంస్కరణల శక్తి. ఈ ప్రయోజనాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లండి."

**జాతీయ నినాదం: స్వదేశీని ప్రతి చోటా ప్రతిష్ఠించండి**

దేశం యొక్క ఆర్థిక బలోపేతానికి, విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి స్వదేశీ ఉత్పత్తులను వాడాలని ప్రధాని గట్టి విజ్ఞప్తి చేశారు.

జాతీయ విధి: "విదేశీ వస్తువులపై మనం ఆధారపడడం ఎంత తక్కువగా ఉంటే, దేశానికి అంత మంచిది" అని ఆయన ఉద్ఘాటించారు.

**కార్యకర్తలకు ఆదేశం:** స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడానికి ప్రతి దుకాణంపై 'ఇక్కడ స్వదేశీ వస్తువులు లభిస్తాయి' అనే బోర్డు ఉండేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని స్పష్టం చేశారు.

**వారసత్వ బలం: జనసంఘ్ నుండి నేటి మహా మర్రి చెట్టు వరకు**

భారతీయ జనతా పార్టీ యొక్క సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, పార్టీని బలపరిచిన మహనీయుల కృషిని మోదీ స్మరించుకున్నారు.

మూల పురుషులు: అటల్ బిహారీ వాజ్‌పేయీ, అద్వాణీ, నానాజీ దేశ్‌ముఖ్, రాజమాత విజయరాజే సింధియా వంటి అసంఖ్యాక నాయకుల ఆశీస్సులను ప్రస్తావించారు.

**వారసత్వం:** 1951 అక్టోబర్‌లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో నాటిన జనసంఘ్ అనే విత్తనం, నేడు ఒక మహా మర్రి చెట్టుగా ఎదిగిందని ఆయన గర్వంగా ప్రకటించారు."ఇప్పుడు మనం కొత్త కలలు, కొత్త తీర్మానాలు చేసుకోవాల్సిన సమయం," అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

## నాడు మాట ఇచ్చాడు

### నేడు నెరవేర్చాడు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లి (ధర్మపురి):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి గ్రామంలో స్థానిక రైతుల కోసం రెండు లక్షల డెబ్బై వేయిల రూపాయల ఖర్చుతో బతుకమ్మ ఘాట్ వరకు వీధి దీపాలు వేయుటకు గతంలో హామీ ఇచ్చి,విధులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంజూరు చేశారు. మంత్రి మంజూరు చేసిన నిధులతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, వీధి దీపాలను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ - తిరుపతి, మాజీ ఉప సర్పంచులు, కట్ల సత్తయ్య, పుల్కం జలపతి ,సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు కట్ల శ్రీనివాస్, కట్ల చంద్రయ్య, నీరటి రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దీకొండ మహేందర్, అత్తెన తిరుపతి, నాయకులు నీరటి రాజకుమార్, నీలం రమేష్, బుర్ర సంపత్ కుమార్, ఓరుపుల కుమార్, రాచర్ల సుధాకర్, పుల్కం మల్లేశం, అడప మారుతి, సుంకే లచ్చయ్య, బాదినవేణి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# పూల పండుగకు ప్రపంచ పట్టాభిషేకం



**హైదరాబాద్ సెప్టెంబర్ 29:** తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ, కేవలం సాంప్రదాయ వేడుకగానే కాక, గ్లోబల్ రికార్డుల వేదికగా నిలిచింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో జరిగిన ఈ మహాద్భుతం, అతిపెద్ద జానపద నృత్యంగా, మరియు అతిపెద్ద బతుకమ్మగా రెండు ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకుంది.సరూర్‌నగర్ స్టేడియం వేదికగా నెలకొల్పిన 63 అడుగుల భారీ బతుకమ్మ అందరి దృష్టిని ఆకర్షించింది. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో పేర్చిన ఈ అపురూప కళాకృతి, రికార్డు లక్ష్యంగా రూపొందించబడింది. కేవలం నిర్మాణమే కాదు, దాని చుట్టూ జరిగిన వేడుక కూడా చారిత్రాత్మకమైంది.మహిళా శక్తికి నిదర్శనంగా... ఒకేసారి 1354 మంది అడబిడ్డలు సాంప్రదాయ దుస్తుల్లో, ఉత్సాహంగా, లయబద్ధంగా బతుకమ్మ చుట్టూ నృత్యం చేశారు. ఈ అద్భుత దృశ్యం అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్‌లో నమోదైంది. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అనే పాటలు సరూర్‌నగర్ మైదానంలో మారుమోగిపోయాయి.

**మంత్రులు, మిస్ వరల్డ్ సందేశం**

ఈ చారిత్రక ఘట్టానికి అనేకమంది ప్రముఖులు హాజరై, తమ ఆనందాన్ని పంచుకున్నారు:

**మంత్రి సీతక్క:** కార్యక్రమంలో బతుకమ్మ పాట పాడి అలరించిన సీతక్క, "గల్లీ నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారు. కేవలం రెండు నెలల కృషితో ఈ విజయాన్ని సాధించాం," అని ప్రకటించి, మహిళా శక్తిని కొనియాడారు.

**మంత్రి జూపల్లి కృష్ణారావు:** "బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటాం. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ" అంటూ ఆమె సేవలను ప్రశంసించారు. ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

**మిస్ వరల్డ్ ఓపల్ సూచాత:** ఈ వేడుకల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడిన మిస్ వరల్డ్, తెలంగాణ కల్చర్, సెలబ్రేషన్స్ చాలా భిన్నంగా ఉన్నాయని కితాబిచ్చారు. "నారీ శక్తిని గుర్తించాలి. మహిళలు స్వశక్తితో పైకి రావాలి," అంటూ సందేశమిచ్చారు.ఈ రికార్డు సాధనతో తెలంగాణ సంస్కృతి, పూల పండుగ ప్రాముఖ్యత ప్రపంచ పటంలో మరింత సుస్థిరమైంది. ఈ ఉత్సవాలలో హైదరాబాద్‌తో పాటు హనుమకొండ, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి ప్రాంతాల మహిళలు ఉల్లాసంగా పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్ రెడ్డి

## సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
ఇటీవల వైసిపి రాష్ట్ర అనుబంధ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చింతా సునీల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ఆవరణలో కలిసిన చింతా సునీల్ రెడ్డిని శాలువాతో సత్కరించి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నమ్మకం వమ్ము కాకుండా పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.సునీల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఎంపిటిసి కొండేటి భీమేష్,పొలమూరు ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి,ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు,వైసీపీ నేతలు ఉన్నారు.



# జిల్లాలో సరస్వతి సామూహిక పూజలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**నవరాత్రుల్లో మహాష్టమి రోజున శ్రీ సరస్వతీ దేవిని పూజించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా నవరాత్రుల్లో ఎనిమిదవ రోజైన సోమవారం తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని గ్రామాల్లో సామూహిక సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎనిమిదవ రోజు అమ్మవారిని ఆరాధించడం వలన విద్యార్థులకు ఏకాగ్రత జ్ఞాపకశక్తి విజయాలు లభిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.కాగా అనపర్తి మండలం కొప్పవరం లో కర్రి దుర్గా వీర్రాఘవరెడ్డి మహాలక్ష్మి (బేబీ) దంపతులు,సత్తి ప్రదీప్ రెడ్డి లక్ష్మీ గౌతమి రెడ్డి దంపతులు,గంగ ఆధ్వర్యంలో జరిగిన సరస్వతి పూజలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన అన్న ప్రసాదం కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సత్తి కాటవరెడ్డి పద్మావతి దంపతులు, సత్తి వెంకటరెడ్డి అరుణ దంపతులు, సత్తి సంతోష రెడ్డి వాణి ప్రసన్న, రోష్ని అశ్వితారెడ్డి, సత్తి బుల్లి రెడ్డి పూజిత, శ్రీ దర్శిత్ రెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి స్వర్ణ లక్ష్మి,వృశాంక్ రెడ్డి,సత్తి సాయి కిరణ్ రెడ్డి వర్షిని, సత్తి లక్ష్మీ సరోజిని,ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి భావన, ఐశ్వర్య రెడ్డి, సాత్విక రెడ్డి ఇంకా పలువురు భక్తులు పాల్గొన్నారు.



# సొంతడబ్బుతోపంచాయతీ కార్మికులకుబట్టలు పంపిణీ

## మాజీఎంపిటిసిసూర మాధవరెడ్డి

**సదాశివపేట సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి**
మండలంలోనినిజాంపూర్ గ్రామపంచాయతీకార్మికులకు గత మూడునెలలుగా వేతనాలులేనిసందర్భంగా దృష్టిలోఉంచుకొనినిజాంపూర్ మాజీఎంపిటిసిసొంత డబ్బుతోపదిమంది పంచాయతీ కార్మికులకు బట్టలుపంపిణీచేయడం జరిగింది.ఈసందర్భంగా మాజీ ఎంపిటిసి సూరమాధవరెడ్డి మాట్లాడుతూపంచాయతీ కార్మికులకుగతమూడు నెలలుగాజీతాలురాకపోవడం చాలాబాధాకరమని, అందువల్ల తనసొంత డబ్బుతోపంచాయతీ కార్మికులకుబట్టలుపంపిణీ చేయడం జరిగిందిఅన్నారు.
ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ గ్రామ బిఆర్ఎస్




## గ్రామ స్వరాజ్య సమరం

చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు పోలింగ్ జరగనుంది.

**నామినేషన్లు:** ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.

**స్థానాల సంఖ్య:** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీ మరియు 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

**ఫలితాల ప్రకటన:** సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఆయా పోలింగ్ రోజే జరిగి ఫలితాలు వెల్లడిస్తారు. అయితే, సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఫలితాలు నవంబర్ 11న వెల్లడించబడతాయి.

**ఏర్పాట్లు:** ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించారు.

**రిజర్వేషన్ల ఖరారు:** ఎన్నికల నిర్వహణకు తొలి అడుగుగా, రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్‌లను ఆదివారం సాయంత్రమే విడుదల చేసినట్లు కమిషనర్ తెలిపారు. అన్ని జిల్లాలు, మండలాల్లో రిజర్వేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది.ఈ షెడ్యూల్ విడుదల స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపి, గ్రామ స్వరాజ్య ఎన్నికల సమరానికి తెరతీసింది.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ముఖ్యమైన తేదీలివే :**

మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహణ
రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహణ
అక్టోబర్ 9 నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడత నామినేషన్లు
అక్టోబర్ 13 నుంచిఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు రెండో విడత నామినేషన్లు
అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్
అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్
నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
స్థానిక సంస్థల షెడ్యూల్విడుదల
మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహణ
అక్టోబర్ 17న సర్పంచ్ ఎన్నికలకు తొలి విడత నోటిఫికేషన్ జారీ
అక్టోబర్ 17 నుంచి 19 వరకు తొలి విడత నామినేషన్ల స్వీకరణ.
సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 31న తొలి విడత పోలింగ్, ఫలితాలు.
సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్.
రెండో విడతలో అక్టోబర్ 21న నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ.
నవంబర్ 4న రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్, ఫలితాలు.
మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 25న నోటిఫికేషన్.
మూడో విడతలో అక్టోబర్ 25 నుంచి 27 వరకు నామినేషన్ల స్వీకరణ.
మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు నవంబర్ 8న పోలింగ్, ఫలితాలు.

# "దుర్గమ్మ తల్లి"ని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.సోమవారం అనపర్తి శ్రీ త్రిశక్తి పీఠంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అదే విధంగా గొల్లల మామిడాడ శ్రీ మణికంఠ స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని అయ్యప్ప స్వామి, దుర్గమ్మ తల్లి ని ఎమ్మెల్యే నల్లమిల్లి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన :జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని, ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో, మహబూబ్ సాగర్ చెర్వు వద్ద ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు.

## బెదిరింపు కేసులో విలేకరి సాయి అరెస్ట్

తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):
అనపర్తి కి చెందిన పిల్లారిశెట్టి వీర సత్య సూర్య ప్రకాశరావు (విలేఖరి సాయి) ని తప్పుడు పోస్టింగ్ పై ప్రశ్నించినందుకు బెదిరించిన కేసులో విచారణ చేసి అరెస్టు చేసినట్లు ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు. గత ఏడాది నవంబర్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సతీమణి మహాలక్ష్మి పై సోషల్ మీడియాలో సాయి ప్రకాష్, కర్రి రామకృష్ణారెడ్డి (బలభద్రపురం), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తప్పుడు పోస్టింగులు పెట్టించగా నల్లమిల్లి మనోజ్ రెడ్డి స్నేహితుడు సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి అనపర్తి లో తప్పుడు పోస్టింగ్ పై సాయి ప్రకాష్ ను ప్రశ్నించినందుకు నానా బూతులు తిట్టి, బెదిరింపులకు పాల్పడగా గత ఏడాది నవంబర్ 27వ తేదీన సత్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేసు నమోదు, దర్యాప్తు చేసి ఈనెల 28వ తేదీన విలేఖరి సాయిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు.ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు .సోషల్ మీడియాలో అనవసరంగా ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై శ్రీను నాయక్ హెచ్చరించారు.

## ఆరోవార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీలో హాయ్ మాస్టర్ లైట్స్ ప్రారంభం

సదాశివపేట సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
మున్సిపల్ తాజామాజీ కౌన్సిలర్ గుండు రవి మాట్లాడుతూ ఆరో వార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీ ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని నాపై నమ్మకంతో నన్ను గెలిపించారు కావున ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా విడతల వారీగా నెరవేరుస్తూ రావడం జరిగింది అని అన్నారు అదేవిధంగా మరొకసారి అవకాశం ఇస్తే కాలనీ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తాను ఇతర కాలనీలకు ఆదర్శంగా మన కాలనీ అభివృద్ధి పథంలో ముందు వస్తానని ఆరో వార్డు కాలనీవాసులకు మాట ఇచ్చారు దీనికి కాలనీవాసులు కూడా ఏకపక్షంగా మాకు నిరంతరం ప్రజల్లో ఉండేవాడే కాలనీ అభివృద్ధికి తోడ్పడేవాడే ఉండాలి తప్పకుండా మిమ్మల్ని మరోసారిగెలిపించుకుంటామని అందరు కూడా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పోచన్న గారి రాములు కృష్ణ గౌడ్ కనకరాజు ముదిగొండ శంకర్ గాండ్ల కృష్ణ చంద్రశేఖర్ స్వామి యువకులు ఊరడి నవీన్ రాజు యాదవ్ మంత్రి శేఖర్ చాకలి మల్లేశం శ్రీకాంత్ శివయువకులు కాలనీవాసులు పాల్గొన్నారు



# పైరసీకి 'శాటిలైట్' అస్త్రం

హైదరాబాద్: తెలుగు చలనచిత్ర పరిశ్రమ వెన్ను విరిచేందుకు ప్రయత్నించిన దేశంలోనే అతిపెద్ద సినీ పైరసీ మాఫియా గుట్టును సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. కేవలం థియేటర్లలో రికార్డింగ్‌లకే పరిమితం కాకుండా, ఏకంగా డిజిటల్ శాటిలైట్ సర్వర్లను హ్యాక్ చేసే స్థాయికి ఎదిగిన ఈ ముఠా... చిత్ర పరిశ్రమకు 3,700 కోట్ల నష్టం కలిగించినట్లు అంచనా. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు.

**పైరసీ: సాంకేతికతతో కూడిన చీకటి వ్యాపారం**
పోలీసుల దర్యాప్తులో ముఠా పద్ధతులు విని విస్తుపోవాల్సిందే. వారు రెండు మార్గాల్లో ఈ నేరాలకు పాల్పడ్డారు:

**అదృశ్య రికార్డింగ్ :** థియేటర్లలో మొబైల్ ఫోన్‌లను జేబుల్లోనో, పాప్‌కార్న్ డబ్బాల్లోనో ఉంచి, స్క్రీన్ లైట్ ఆఫ్‌లో ఉంచే ప్రత్యేక యాప్‌తో సినిమాలను సీక్రెట్‌గా రికార్డ్ చేశారు.

**హ్యాకింగ్ సామ్రాజ్యం:** బిహార్‌కు చెందిన 22 ఏళ్ల అశ్విన్ కుమార్ అనే కీలక నిందితుడు ఏకంగా 1020 సినిమాలను నేరుగా డిజిటల్ సర్వర్ల నుంచి హ్యాక్ చేసి పైరసీ చేశాడు. ఇతని హ్యాకింగ్ సామర్థ్యం ఎంతటిదంటే... ఇతను ప్రభుత్వ విభాగాల వెబ్‌సైట్లు, ఉద్యోగుల జీతాల వివరాలు, చివరకు ఎన్నికల కమిషన్ (ఈసీ) వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేయగలిగాడు.

**మాస్టర్‌మైండ్ సిరిల్, క్రిప్టో లావాదేవీలు**
ముఠాకు ప్రధాన సూత్రధారి తమిళనాడులోని కరూర్‌కు చెందిన సిరిల్.



కంప్యూటర్ సైన్స్ నేపథ్యం ఉన్న ఇతను 2020 నుంచి పైరసీ వెబ్‌సైట్‌లను నిర్వహిస్తున్నాడు. పైరసీకి నెదర్లాండ్స్, పారిస్ వంటి విదేశీ ఐపీ అడ్రస్‌లు ఉపయోగించాడు.

**డబ్బు ఎక్కడ నుంచి?:** ఈ పైరసీ వ్యాపారాన్ని ప్రధానంగా ప్రోత్సహిస్తున్నది బెట్టింగ్, గేమింగ్ యాప్ నిర్వాహకులే. పైరసీ సైట్లలోని లింక్‌లపై క్లిక్ చేసిన యూజర్ల వివరాలు సేకరించి, వాటిని బెట్టింగ్ యాప్ ప్రచారానికి వాడుకున్నారు. సిరిల్‌కు బెట్టింగ్ మాఫియా నెలకు లక్షల్లో చెల్లిస్తోంది. ఆశ్చర్యకరంగా, ఈ లావాదేవీలు ఎక్కువగా బిట్‌కాయిన్ల సహా క్రిప్టో కరెన్సీ రూపంలోనే జరిగాయి. పోలీసులు 10 క్రిప్టో వాలెట్లు, 500 పైగా పైరసీ సినిమాలు, 3 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ అరెస్టుతో.. సాంకేతికతను నేరాలకు వాడుకుంటున్న సైబర్ మాఫియా బారి నుంచి సినిమా పరిశ్రమకు తాత్కాలికంగా ఉపశమనం లభించినట్లయింది.

## సిద్దాపూర్ లో ఘనంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు

సదాశివపేట సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సదాశివపేట పట్టణంలో ఏడో వార్డు సిద్దాపురంలోసద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.బతుకమ్మ పండుగను సిద్ధాపూర్లో బతుకమ్మను నిర్వహించడం ఆనావాయితీగా వస్తుంది. ఉదయం నుంచి సిద్దాపురంలో పండుగవాతావరణం నెలకొంది.రంగురంగుల పూలనుతీసుకొచ్చిపెద్ద సైజుల్లో అకట్టుకునే విధంగా బతుకమ్మలనుతయారు చేశారు.గునుగు,తంగేడి, బంతి,చామంతిపువ్వులతో బతుకమ్మలను పేర్చారు. మున్సిపల్ అధికారులు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వేళలో ఇంటి ముందు బతుకమ్మలను మహిళలు బతుకమ్మ పాటలతో... ఆటలు ఆడారు. అనంతరం సిద్దాపురం చౌడి దగ్గర ప్రాంగణంలో బతుకమ్మలను ఉంచి మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ, డీజే పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు. వేద పండితులతో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శు భాకాంక్షలను తెలియజేసుకున్నారు. నిమజ్జనం చేసేందుకు



వచ్చినవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అధికారులు చర్యలు తీసుకున్నారు.లమహిళలకు ఇష్టమైన పండగల్లో ముఖ్యమైనది బతుకమ్మ పండగ. 3,4 రోజుల నుంచి రంగు, రంగుల, రక రకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. దేవాలయాల వద్ద, కూడళ్ల వద్ద పెట్టి మహిళలంతాపాటలు పాడుతూ ఆడతారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు.ఇట్టి కార్యక్రమంలోముసలిగారీ కిష్టారెడ్డి పాతదొడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి మున్నూరు శేఖర్ రవీందర్మంగలి చెండు శేఖర్ స్వామి మున్నూరు మంచేందర్ మరియు గ్రామ పెద్దలు ఇతర గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## ప్రపంచ హృదయ/ గుండె దినోత్సవం సందర్భంగా బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ..

### ప్రతి రోజు వ్యాయామం చేస్తూ.. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి..జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోటిరెడ్డి పల్లి చౌరస్తా నుండి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ.. గుండె ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ.. మనిషి పుట్టినప్పటి నుండి విరామం లేకుండా నిరంతరం పనిచేసే అవయవం గుండె అని, గుండె ను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. మన వృత్తి జీవనంలో – ముఖ్యంగా పోలీస్ విధుల్లో %-% పని ఒత్తిడి ఎక్కువ, అనియమిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే అవకాశాలు ఉంటాయి. అందుకే శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించడం అత్యంత అవసరం అని, మనం రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండటం నిజమైన సంపద అని ఎస్పీ అన్నారు.సీపీఆర్ పట్లల ప్రజలందరూ అవగాహన కలిగి, అత్యవసర సమయాలలో సరైన పద్ధతిలో సీపీఆర్ చేయడం వలన హార్ట్ ఎటాక్ నుండి బయట పడవచ్చు అన్నారు. సీపీఆర్ గుదయించి సిబ్బందికి కూడా మరింతగా అవగాహన కల్పించడం జరుగుతుందని, అన్నారు.ఆరోగ్యకరమైన హృదయం ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవితం ఉంటేనే సంతోషకరమైన కుటుంబం, శక్తివంతమైన సమాజం ఉంటుంది.ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, బాలాజీ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం.., ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన.. జిల్లా ఎస్పీ

**ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికై యస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారాసూచనలు.. జిల్లా ఎస్పీ పరితోష్**

సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పిర్యాది సమస్యలను ఓపికగా విని, సమస్య స్థితి అడిగి తెలుసుకుని, సమస్య జాప్యానికి గల కారణాల గురించి సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి.. తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, సివిల్ తగాదాలకు దూరంగా ఉండాలని, చట్టప్రకారం కేసులనుపరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచించడం జరిగింది.
జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని, జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీసూచించడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికలకు నగార మొగిన వేలా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

**వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్టేట్ ఎన్నికల కమిషన్..**

**ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రకావర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి..**

**జిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో, ఎన్నికలు సజావుగా జరగడానికి కాలసిన అన్నిరకాల ముందస్తూ ఏర్పాట్లను చేసుకోవాలని వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీలతో ఎస్టేట్ ఎన్నికల కమిషన్.. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ.. జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తూ.. ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర సరిహద్దుల నుండి ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని, అంతర్ రాష్ట్రా, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్తలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగింది. సోషల్ మీడియా వేదికగా ఎన్నికలను ప్రభావితం చేసే, పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచేలా వ్యాకయ్యలు చేసిన, పోస్టులు పెట్టిన సంబంధిత వ్యక్తులపై, గ్రూప్ అడ్మిన్ లపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ లలో ఉండాలని, ఏ చిన్న సంఘంటన జరిగిన త్వరితగతిన స్పందించాలని ఎస్పీఆదేశించారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలి

**కలెక్టర్ పి ప్రావీణ్య**

సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సంగారెడ్డి జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.




అదేవిధంగా జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన దృష్ట్యా పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో కట్టుదిట్టమైన నిఘాను కొనసాగిస్తామని అన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ పి ప్రావీణ్య , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ , ఆర్ డిఓలు .ఎంపిడిఓలు తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు . రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలలు గట్టి నిఘా ఏర్పాటుచేయాలని అన్నారు .ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ విధులు బాధ్యతతో కూడుకుని ఉన్నందున ఎంతో అప్రమత్తంగా పని చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఏవైనా సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించి ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలు ఒకేసారి జరుగుతున్న దృష్ట్యా, తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , ఆర్ డిఓలు .ఎంపిడిఓలు తహశీల్దార్ల , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

గొల్లపల్లి (తెలుగు వెలుగు) జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపూర్ పీడీ గ్రామంలోని మున్నూరు



కాపు సంఘం ఆవరణంలో ఉష్కమల్ల బ్రహ్మం మరియు ఉష్క మల్ల లచ్చయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని ఆడపడుచులు మహిళలు సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది

# ఏఎస్ రాజు నగర్ వద్ద ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

**దుర్గ మాత పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దుర్గమ్మ వారి ఆశీస్సులతో కూకట్పల్లి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి...

**జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి
దుర్గమ్మ ారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనీ కూకట్పల్లి ఇన్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు.దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రేమ కుమార్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి అనిల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు భవాని ప్రసాద్ , రాఘవేంద్ర , వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వడ్డేపల్లి ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు...

### అతిపెద్ద బతుకమ్మతో ఊరేగింపు, ఆటపాటలు నిమజ్జన కార్యక్రమం...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి ప్రాంతానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో సోమవారం



సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అతిపెద్ద బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి పవిత్రంగా పూజలు చేసి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బతుకమ్మను తీసుకువెళ్లి కూకట్పల్లిలో ఒకచోట ఉంచి అక్కడ బతుకమ్మ చుట్టూ కుటుంబ సభ్యులు ఆడి పాడి అనంతరం ఐడియల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లి ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆల్విన్ కాలనీలోని శిల్ప బృందావనంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లితెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకల్లో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందావనంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేలింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో పాల్గొన్న మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

తెలుగు వెలుగు శంకరపల్లి సెప్టెంబర్ 29

శంకర్పల్లి మున్సిపల్ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ అంటూ భారీ సంఖ్యలో మహిళలు ఆడపడుచులు గుంపుగా పాటలతో ఆటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు బతుకమ్మను రంగుల పూలతో అలంకరించి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపాలిటీ లోని మార్కెట్ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజా సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్...



కూకట్పల్లిఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలను హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసుకుంటూ వస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసిన సందర్భంగాకూకట్పల్లి పురపాలక సంస్థ కార్యాలయం వద్ద బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు ,కల్పన ,జోజమ్మ, సంధ్య, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహజవాగులను మురికి కాలువలను కబ్జాదారుల నుండి కాపాడండి

### వర్షపు నీరు మురికి నీరు సహజవాగులలో నుండి మురికి కాలువలో నుండి నేరుగా పారేటట్లు చూడండి

### పి రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థాపకులు



జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 29

జహీరాబాద్ పట్టణంలో పూర్వపు వాగులు ఎన్జీవోస్ కాలనీ నుండి మోహన్ థియేటర్ పక్కనుండి శ్రీనగర్ కాలనీ మీదుగా వెళ్లే సహజమైన వాగు పూర్తిగా కబ్జాకు గురై అదేవిధంగా శివాలయం నుండి బాగా రెడ్డిపల్లి రాచన్నపేట్ ఆర్య నగర్ అంగడి బజార్ నుండి వెళ్లే వాగు పూర్తిగా గబ్జకు గురైంది కొంతమంది అక్రమార్కులు ఏకంగా వాగులపైనే కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మాణం చేసి ప్రజలకు అద్దెకిస్తున్నారు ఇంకా కొంతమంది అక్రమార్కులు తమ వ్యాపారాలకు అడ్డువస్తున్నాయని మురికి కాలువనులను పూర్తిగా మూసివేసినారు ఇలా మూసివేయడంతో మురికి నీరు వర్షపు నీరు వెళ్లకుండా ఎక్కడికక్కడ పట్టణంలోని కాలనీలలో ప్రజల నివాసాలలో నిలిచిపోయి మంచినీటి బోరుబావులలో మంచినీటి పైపులైన్ లలో చేరి కోట్ల రూపాయలు విలువ చేసే మంజీరా నీటిలో సైతం చేరి ప్రజలు తాగడానికి ఆయుష్టంగా తయారై మంచినీటిని కూడా కాలుష్యాన్నికి గురి చేస్తున్నాయి ఇలాంటి పరిస్థితులలో కోట్ల రూపాయలు వేచించి ప్రజలకు అందిస్తున్న నీటిని సామాన్య ప్రజలు ఎవరు కూడా తాగడం లేదు దీని మూలంగా ఎలాంటి లైసెన్స్ లేని మినరల్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి ప్రజల ధనాన్ని కాజేస్తున్నాయి కొంతమంది తెలిసి తెలియక ఈ నీళ్లను తాగడంతో అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారు వీటికి తోడుగా మురికి కాలువలు పూర్తిగా మూసివేయడంతో మురికి నీరు వర్షపు నీరు మురికి కాలువలో నుండి వెళ్లకుండా ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి వాగులు మురికి కాలువల కబ్జాలను కాపాడులేని పురపాలక సంఘం నీటిపారుదల వ్యవస్థ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలు పడుతున్న బాధలను చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నాయి ముఖ్యంగా ఇప్పుడు దసరా దీపావళి క్రిస్టమస్ సంక్రాంతి రంజాన్ పండగలు వస్తున్నాయి ప్రధానంగా హిందువులకు అతి పెద్ద పండుగ దసరా పండగ ఈ పండుగకు జహీరాబాద్ ప్రజలందరూ భవాని మాత ఆలయం వెనుక లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నుండి శివాలయం వెళుతుంటారు శివాలయం వైపు నుండి భవాని మాత ఆలయం కు వస్తూ ఉంటారు ఈ దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి గత నాలుగు రోజుల నుండి నిండుకుండలా నిండిపోయింది దాని దిగువన ఉన్న వాగులు మురికి కాలువలు ఎక్కడికక్కడ కబ్జాయి పూర్తిగా మురికితో నిండిపోయి ఉన్నాయి ఇలాంటి పరిస్థితుల్లో అండర్ బ్రిడ్జి కింది నుండి వర్షపు మురికి నీరు ఎటు వెళ్లలేని పరిస్థితి కావున అతిపెద్ద పండుగ దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని పురపాలక సంఘం అధికారులు పురపాలక సంఘం స్పెషల్ అధికారి ఇరిగేషన్ అధికారులు కబ్జాల గురైన కాలువలను వాగులను కబ్జాదారుల నుండి విడిపించి వాగులను వాగుల వలె మురికి కాలువను మురికి కాలువల వలె చేసి ప్రజలకు అందించాలని జహీరాబాద్ ప్రజల పక్షాన పి. రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థాపకులు మరియు కార్యవర్గ సభ్యులు మహమ్మద్ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశర అరవింద్ గార్లు అధికారులను కోరుతున్నారు

# విఠలేశ్వర ఆలయంలో లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ దంపతుల పూజ

### ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శంకర్పల్లి: సెప్టెంబర్ 29: తెలుగు వెలుగు శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వర ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో యెనిమిది రోజులుగా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు సోమవారం నుండి భవాని దీక్షలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై, ప్రతి రోజు విఠలేశ్వర ఆలయంలో భవాని అమ్మవారికి ప్రత్యేక పూజ లు, హెరీమాలు నిర్వహిస్తున్నారు.



ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈసారి తాము 25వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, పట్టణంలోని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. దుర్గామాత దీక్షలో ఉన్న భక్తులందరికీ ప్రతి రోజు రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు. విజయదశమి రోజున వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రావణ సంహారం ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని దాదాపు పదివేల మంది ఈ రావణ సంహార కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు దండు సంతోష్, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, సంతోష్ కుమార్, కిరణ్, రఘువీర్, త్రిశూల్, నరేష్ కుమార్, నందకిషోర్, మిరియాల సంతోష్, కిరణ్, గౌతమ్, శ్యాం కుమార్, దిలీప్, ప్రశాంత్, సోను, సంతోష్, దేవేందర్, బన్నీ, మిట్టు, రాజేశ్వర్ గౌడ్, కిషోర్, వినోద్, సంగమేష్, శ్రీధర్, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం




# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధిశేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి ప్రకృతికి సంబంధించిన వివిధ పువ్వులతో అలంకరించి పువ్వులనే దేవతగా కొలిచే సంప్రదాయం తెలంగాణ మహిళలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు ఆటపాటలతో ఆ ప్రాంతం మారిపోయింది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఎంతో ఉత్సాహంగా మహిళలు ఆడుతూ పాడుతూ పలు చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు ప్రధానంగా మియాపూర్ కృషినగర్ జనప్రియ జై ప్రకాష్ నారాయణ నగర్ మియాపూర్ ఆల్విన్ కాలనీ చందానగర్ తార నగర్ హాఫీజ్పేట్ ప్రకాష్ నగర్ పాపిరెడ్డి కాలనీ కాచిగూడ గచ్చిబౌలి కొండాపూర్ లతోపాటు పలు ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి పోయిరా పొన్నగంటి వనమూల పోగలగంటి వనమూల పొయ్యి రా గౌరమ్మ అంటూ గౌరమ్మను సాగనంబి ప్రసాద్లను పలువురికి పంచిపెట్టి భక్తి పారవశాన్ని చాటుకున్నారు





## శంకర్పల్లి మున్సిపల్ లో సాయి నగర్ లో బతుకమ్మ సంబరాలు పాల్గొన్న మహిళలు

తెలుగు వెలుగు సెప్టెంబర్ 29 తెలంగాణ మహిళల పండుగలో ఒకటైన బతుకమ్మ సంబరాలు ఒకటి మహిళలందరూ కలిసి జరుపుకునే పండుగ ఆటపాటలతో సంబరాలు చేసుకునే పండగ ఉందంటే బతుకమ్మ పండుగను అని చెప్పుకుంటారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాల



పాటలతో ఆటలతో సంబరాలు చేసుకున్నారు కాలనీవాసులు అందరు ఒకటై పాటలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో భారీగా కాలనీవాసులు పాల్గొన్నారు

## కరాలపాడు లో రీ సర్వే ర్యాలీ, గ్రామసభ

పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. తొలుత పిడుగురాళ్ల మండలం తహసిల్దార్ జె. మధుబాబు మధుబాబు ఆధ్వర్యంలో కరాలపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఈ సర్వే గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి తహసిల్దార్ మధుబాబు మాట్లాడుతూ, అక్టోబర్ మూడో తేదీ నుండి కరాలపాడు గ్రామంలో రి సర్వే పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, రీ సర్వే డి టి సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసు, వీఆర్వో, గ్రామ సర్వే, గ్రామ టిడిపి పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలకృష్ణ తో డ్యామేజ్.. చిరంజీవితో చంద్రబాబు భేటీ!

హైదరాబాద్, సెప్టెంబర్ 29, ఇటీవల ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాలతో పరిస్థితి మారింది. ముఖ్యంగా శాసనసభలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. ఈ ఎపిసోడ్ మొత్తాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై సినీ పరిశ్రమకు ఉన్న అభిప్రాయాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు కుల రాజకీయాన్ని తెరపైకి తెస్తోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటనపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్పందించారు. తన వ్యాఖ్యలతోనే అపార్థాలు చోటుచేసుకున్నాయని.. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరారు. మరోవైపు చిరంజీవితో మాట్లాడేందుకు కొందరు ప్రముఖులు సైతం రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏపీ సీఎం చంద్రబాబు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అవుతారని తెలుస్తోంది.సాధారణంగా నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరు కారు. చాలా అరుదుగా వస్తారు. అటువంటిది వచ్చి రాగానే ఈ అంశం పై మాట్లాడుతూ రచ్చ చేశారు. అయితే వాస్తవానికి నందమూరి బాలకృష్ణ స్పందనలో తప్పులేదు. కానీ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చి.. అప్పట్లో ఎవరూ గట్టిగా అడగలేదని అనేసరికి చిరంజీవి స్పందించాల్సి వచ్చింది. తన కోరిక మేరకు మాత్రమే అప్పట్లో టిక్కెట్ ధరల పెంపునకు వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాత్రమే చెప్పారు. అయితే అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అప్పట్లో చిరంజీవి విషయంలో జగన్మోహన్ రెడ్డి సోదర భావంతో మెలిగేవారని.. సినీ పరిశ్రమకు చాలా రకాల సహాయం చేశారని ప్రచారం చేయడం ప్రారంభించింది. అదే సమయంలో కూటమి పార్టీలో కీలక భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి ఇరకాటంలో పడ్డారు. ఇటువంటి విషయాల్లో దూకుడుగా స్పందించే ఎమ్మెల్సీ నాగబాబు సైతం సైలెంట్ అయ్యారు. అయితే ఈ మొత్తం పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగనున్నారు. నేరుగా మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టనున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సార్లు చంద్రబాబును కలిశారు చిరంజీవి. వివిధ వేదికల వద్ద కలిసినప్పుడు ఈ ఇద్దరూ పరస్పరం గౌరవించుకున్నారు. చిరంజీవిని చంద్రబాబు ఎక్కువగా అభిమానించారు. అదే సమయంలో చిరంజీవి సైతం చంద్రబాబును చాలా గౌరవభావంతో చూసేవారు. మరోవైపు తన సోదరుడు పవన్ కళ్యాణ్ కూటమిలో కీలక భాగస్వామి కావడంతో చిరంజీవి సైతం చాలా బాధ్యతగా మెలిగేవారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉన్నారు చిరంజీవి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో నిత్యం మాట్లాడుతూ ఉండేవారు. పరిశ్రమలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునేవారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న తప్పిదాలు జరిగాయి. అయితే పరిశ్రమ కోణంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. కానీ ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కూటమికి డ్యామేజ్ చేస్తున్నాయి. అందుకే దిద్దుబాటు చర్యల్లో భాగంగా చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవితో సమావేశంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

### కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలతో..

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను సైతం ఇబ్బంది పెట్టిందని సభలో వ్యాఖ్యానించారు కామినేని శ్రీనివాస్. అప్పట్లో టిక్కెట్ ధర పెంపు అనేది మెగాస్టార్ చిరంజీవి గట్టిగానే అడిగితేనే జగన్ ఒప్పుకున్నట్లు కామినేని ప్రకటించారు. దానికి కౌంటర్ ఇచ్చారు నందమూరి బాలకృష్ణ. అప్పట్లో జరిగింది ఇది అంటూ చెప్పే క్రమంలో.. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ స్పందించారనేది తప్పు అని.. అప్పట్లో ఎవరు గట్టిగా అడగలేదని.. పైగా చిరంజీవికి అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు బాలకృష్ణ. అయితే తన పేరు ప్రస్తావనకు తీసుకురావడంతో చిరంజీవి విదేశాల నుంచి స్పందించారు. నాడు ఏం జరిగింది అనే దానిపై ప్రకటనలో పేర్కొన్నారు. అప్పట్లో సినీ ప్రముఖుల విన్నపం మేరకు మాత్రమే తాను జగన్మోహన్ రెడ్డిని అందరినీ తీసుకెళ్లి కలిశానని.. దాని ఫలితమే వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి లాంటి సినిమాలకు టిక్కెట్ల ధర పెంపు అనుమతి అంటూ చెబుతూ ముగించారు.అప్పటినుంచి వివాదం చినికి చినికి గాలి వానలా మారి.. చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలన్న స్థితికి చేరుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అప్పట్లో సినీ పరిశ్రమకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకొచ్చారని.. ఆ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఇదంతా టీడీపీ కూటమి పని అని తేల్చి చెప్పే ప్రయత్నం చేసింది. చిరంజీవిని టార్గెట్ చేసుకున్న బాలకృష్ణ క్షమాపణ చెప్పాల్సిందేనని చెప్పింది. చిరంజీవి పట్ల జగన్మోహన్ రెడ్డి తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారని గుర్తుచేసింది. తద్వారా కూటమిలో విచ్ఛిన్నం తేవాలని చూసింది. సామాజిక రంగు కూడా దీనికి పులుముకుంది. దీంతో సీఎం చంద్రబాబు సైతం అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇంతటి వివాదానికి కారణమైన కామినేని శ్రీనివాస్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు.. అపార్థాలకు కారణమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేయడం విశేషం. దీంతో ఈ వివాదానికి కొంతవరకు ఎండ్ కార్డు పడినట్టే.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

# తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి..

సంపాదకీయం

తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యా?ప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు. అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు. రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది. క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా



తొక్కిసలాటలకు దారితీస్తోంది. వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు. ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ట భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి. ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు. మన గురించి కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలనుకుంటున్నవారు.. వీలైతే ముందుగా లేదా ఆలస్యంగా వెళ్లాలి. జనం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉండాలి, ఎవరినీ ముందుకు తోయకూడదు. ఈవెంట్లలో బయటకు వెళ్లే దారులు ఎటు వైపు ఉన్నాయో తెలుసుకోవాలి. అనూహ్యంగా తొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు.. చేతులు చెస్ట్‌పై పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఊపిరి తీసుకోవచ్చు. ఒకవేళ కింద పడిపోతే.. తల, మెడ కవర్ అయ్యేటట్లు చేతులు అడ్డుపెట్టుకుని ముడుచుకుపోవాలి. వీలైనంత త్వరగా పైకి లేచేందుకు ప్రయత్నించాలి. మతపరమైన కార్యక్రమం అయినా, రాజకీయ ప్రచార సభ అయినా, సినిమా ఈవెంటైనా.. అధిక సంఖ్యలో జనం పాల్గొంటారు. ఇలాంటి భారీ సమావేశాలకు భారత్ ప్రసిద్ధి. అయితే ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వహణ లేమితో తొక్కిసలాటలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలా జరగకుండా ఉండాలంటే.. నిర్వాహకులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసి జనం భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. క్రౌడ్ మేనేజర్లకు సరైన శిక్షణ ఇవ్వాలి. ఇక కరూర్ ఘటనను దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఒక మేల్కొలుపుగా పరిగణించి పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు మెరుగైన చట్టాలను రూపొందించాలి. ఎక్కువమంది ప్రజలు హాజరయ్యే సభలు, కార్యక్రమాలకు.. సరైన ప్లానింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో కరూర్ లాంటి దుర్ఘటనలను నివారించడానికి వీలవుతుంది.

# డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29,** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ఒత్తిడిలోనూ తమ నుంచి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగించడాన్ని రష్యా సమర్థించింది. ఈ విషయంలో భారత్ ఆత్మాభిమానాన్ని ప్రశంసించిన రష్యా.. ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతోన్న భాగస్వామ్యానికి ఎటువంటి ముప్పులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు న్యూయార్క్‌లో జరుగుతోన్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశానికి హాజరైన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారతీయ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఇంధన ఎంపికలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలకు లావ్రోవ్ మద్దతు తెలిపారుఅంతకు ముందు ఐరాస వేదికపై భారత గ్లోబల్ విజన్ 'ఆత్మనిర్భరత, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం' అని జైశంకర్ వివరించారు. 'అమెరికా తన చమురును మాకు అమ్మాలనుకుంటోంది. దాని షరతులపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం... కానీ రష్యా లేదా ఇతర దేశాల నుంచి ఆయిల్ కొనుగోలు చేసే విషయానికి వస్తే, అది మా స్వంత వ్యవహారం. దీనికి భారత్-అమెరికా అజెండాతో ఎటువంటి సంబంధం లేదు' అని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఈ ప్రకటనను లావ్రోవ్ ప్రశంసించారు. ఈ క్రమంలో భారత్ తన భాగస్వామ్యాలను స్వయంగా నిర్ణయించుకుంటుందని ఉద్ఘాటించారు. 'రష్యా-భారత్ బంధానికి ఎటువంటి ముప్పులేదు.. ఎవరైనా అలాంటి చర్యలకు దిగితే భారత్ తన భాగస్వాములను తానే ఎన్నుకుంటుందని ఆ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు' అని ఆయన పేర్కొన్నారు. 'అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఎలా అభివృద్ధి చేయాలో వాషింగ్టన్ ఏవైనా ప్రతిపాదనలు చేస్తే షరతులపై చర్చించడానికి భారత్ సిద్ధంగా ఉంది. కానీ వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక, సైనిక, సాంకేతికత లేదా ఇతర సంబంధాలు వేరే దేశాలతో ఉంటే వాటి గురించి చర్చలు భారత్ ఆయా దేశాలతోనే జరుపుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు. అలాగే, ఈ ఏడాది డిసెంబరులో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృత ద్వైపాక్షిక అజెండా ఉందని పేర్కొన్నారు. వాణిజ్యం, సైనిక, టెక్నాలజీ, ఏఐ వంటి కీలకమైన రంగాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని లావ్రోవ్ వెల్లడించారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లావ్రోవ్ వ్యాఖ్యానించారు.



# అండమాన్ లో భారీగా చమురు నిల్వలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29,** భారతదేశ ఇంధన రంగానికి ఒక భారీ శుభవార్తను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. అండమాన్ బేసిన్‌లో భారీ మొత్తంలో సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ సముద్రంలో శక్తి అవకాశాల మహాసముద్రం తెరుచుకుందని కేంద్రమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా అండమాన్ సముద్రంలో ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో ఈ సహజ వాయువు నిల్వలు ఉన్నట్లు తేలిందని హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అండమాన్ దీవుల తూర్పు తీరం నుంచి 9.20 నాటికల్ మైళ్లు, 17 కిలోమీటర్ల దూరంలో.. 295 మీటర్ల నీటి లోతులో తవ్విన శ్రీ విజయపురం 2 బావిలో ఈ సహజ వాయువు నిక్షేపాలు ఉన్నట్లు హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో గ్యాస్ ఉనికి బయటికి వచ్చిందని పేర్కొన్నారు. పరీక్షల్లో సేకరించిన నమూనాలను నౌక ద్వారా కాకినాడకు తీసుకువచ్చి పరీక్షించగా.. అందులో 87 శాతం మీథేన్ ఉన్నట్లు తేలిందని కేంద్రమంత్రి వివరించారు.

ఈ ప్రాంతం మయన్మార్ నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్న ఇంధన సంపదకు కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ బేసిన్‌లో హైడ్రోకార్బన్‌లు ఉన్నాయని ఎప్పటి నుంచో మనం నమ్ముతోంది నిజమైందని హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో తాజా ఆవిష్కరణ ఒక ప్రధాన ముందడుగుగా మారనుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మిషన్‌ను సముద్ర మంథన్ అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ఇంధన రంగంలో దేశాన్ని ఆత్మనిర్భర్ చేసేందుకు ఉద్దేశించబడిందని పేర్కొన్నారు. ఇక ఈ సరికొత్త సహజ వాయువు నిల్వలను కనుగొని.. హైడ్రోకార్బన్ నిల్వలను పూర్తిగా వినియోగించుకోవడానికి దేశీయ, ప్రపంచ స్థాయి నిపుణులతో సమన్వయం చేసుకుంటున్నట్లు హర్దీపీ సింగ్ పూరీ వెల్లడించారు. రాబోయే కొన్ని నెలల్లో మరిన్ని డీప్‌వాటర్ అన్వేషణ బావుల తవ్వకాలకు ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. భారతదేశ అమృత కాలం ప్రయాణంలో ఈ సహజ వాయువు ఆవిష్కరణ ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు.

# టమాటా రైతుల కన్నీరు

**కర్నూలు సెప్టెంబర్ 29,**
దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు. ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు. అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే ఆరుగాలం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

## త్వరలో టీడీపీ కమిటీలు

**గుంటూరు, సెప్టెంబర్ 29,** టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు..క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు. జిల్లా కమిటీ అయినా రాష్ట్ర కమిటీ అయినా ఇదే రకమైన సూచనలతో ఏర్పాటు జరగనుంది.. త్వరలోనే అన్ని కమిటీలు పూర్తి చెయ్యాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉందంట.

## ప్రేమ జంట ఆత్మహత్య

**సత్తెనపల్లి**సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. దమ్మాలపాడు గ్రామానికి చెందిన గోపి, తెనాలి మండలం. అత్తోట గ్రామానికి చెందిన ప్రియాంక,గత కొన్ని సంవత్సరాలుగా ఇద్దరు ప్రేమించుకుంటున్నారని స్థానికుల సమాచారం. వీరి ప్రేమ విషయాన్ని పెద్దలకు తెలియజేయడంతో పెద్దలు అభ్యంతరం చెప్పడంతో నిన్న పేరేచర్ల దగ్గర ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు

## ఏపీ లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

**విజయవాడ**లిక్కర్ కేసులో ఎంపి మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షలతో రెండు ష్యూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. వారంలో రెండుసార్లు సంతకాలు చేయాలని ఆదేశిచంఇంది. లిక్కర్ కేసులో ఏ-4గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి, 71 రోజులుగా రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మంగళవారం జైలు నుంచి మిథున్ రెడ్డి విడుదలయ్యే అవకాశం వుంది.

# గీత దాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు

**విజయవాడ, సెప్టెంబర్ 29,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి బాధ్యతలను చేపట్టారు. అయితే గత మూడు దఫాలుగా ఇలాంటి పరిస్థితిని ఆయన ఎదుర్కొనలేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. కూటమిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తాను వస్తుంటే వాటిని చెడగొట్టేందుకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ లైన్ తో పాటు నాయకత్వంపై కొంచెం కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. 1999 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గర నుంచి చూసిన వారికి ఇది అర్థమవుతుంది. నాడు మంత్రులు మీడియా సమావేశం పెట్టి మాట్లాడాలన్నా నాటి సీపీఆర్వో విజయ్ కుమార్ ను అడిగి పర్మిషన్ తీసుకోవాలి. అంటే చంద్రబాబు అనుమతితోనే మీడియా సమావేశాలు, అందులో మాట్లాడాల్సిన అంశాలను ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువగా టీడీపీలో కనిపిస్తుంది... కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారే యుమునా తీరే. ఒకరు ఇద్దరు కాదు.. అనేక మంది ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల కూటమిలోని మిత్రపక్షాల మధ్య వైరం నెలకొనేలా సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారు. కావాలనే చేస్తున్నారా? లేక అవగాహన లోపంతో చేస్తున్నారా? అంటే వాళ్లేమీ కొత్త వారు కాదు. సీనియర్ నేతలు. అన్నీ విషయాలు తెలుసు. వారిలో పార్టీ నాయకత్వంపై ఉన్న అసంతృప్తిని ఇలా తీర్చుకుంటున్నారని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ప్రతిపక్షం లేకపోయినంత మాత్రాన అంత స్వేచ్ఛగా వ్యవహరించాలా? అని చంద్రబాబు మండిపడుతున్నట్లు తెలిసింది. సీనియర్ నేతలే ఇలా వ్యవహరిస్తున్నారంటే పార్టీ క్రమశిక్షణ పట్టుతప్పుతున్నట్లే కనిపిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో త్వరలోనే దీనిపై చంద్రబాబు సీరియస్ గానే నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది. పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి ని కూడా చంద్రబాబు తప్పుపట్టారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలిసింది. అలాగే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిసింది. కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇటీవల కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అత్యుత్సాహంతో చేసిన ప్రసంగాలు ప్రభుత్వానికి తలనొప్పులు తెచ్చిపెట్టాయి. కొన్నిచోట్ల శాంతి భద్రతల సమస్యలున్నాయని, మరికొన్ని చోట్ల ఉద్యోగుల ట్రాన్స్ ఫర్ల విషయంలో ఎమ్మెల్యేలు



వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారు. వారంతా పరోక్షంగా ప్రభుత్వాన్నే విమర్శించారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కూన రవికుమార్, బొజ్జల సుధీర్ రెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి రిపీట్ చేయొద్దని గట్టిగానే చెప్పారట. ముందు జాగ్రత్తలు.. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరే అయింది. మరో మూడున్నరేళ్లపాటు ఎవరు ఏమన్నా కూటమిదే అధికారం. ఒకవేళ కూటమిలో లుకలుకలు వచ్చినా క్లియర్ కట్ మెజార్టీ టీడీపీదే కాబట్టి సీఎంగా చంద్రబాబు స్థానానికి వచ్చిన ముప్పేమీ లేదు. అలాగని ఆయన రిలాక్స్ కావడం లేదు. 2029 నాటికి ఈ పరిస్థితుల్లో ఎలాంటి తేడాలు రాకూడదని ఆయన కోరుకుంటున్నారు. అందుకే ఇప్పట్నుంచి ఎమ్మెల్యేలను కంట్రోల్ లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. క్రమశిక్షణ గీత దాటితే సహించేది లేదంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకరిద్దరు ఎమ్మెల్యేలపై విమర్శలు రావడంతో వారిని పక్కనపెట్టారు చంద్రబాబు. ఇప్పుడు మరికొంతమందిని సెట్ రైట్ చేస్తున్నారు. జగన్ చేసిన తప్పు అదే గతంలో జగన్ హయాంలో కూడా ఎమ్మెల్యేలు కొంతమంది హద్దుమీరు ప్రవర్తించినా ఆయన పట్టించుకోలేదు. సరికదా వారిని మరింత ప్రోత్సహించారు కూడా. మాటల దాడులు, చేతల దాడుల్ని కూడా జగన్ ప్రోత్సహించారని, దానికి తగ్గ మూల్యం 2024 ఎన్నికల్లో చెల్లించుకున్నారనే వాదన ఉంది. ఆ తప్పు కూటమి తరపున 2029లో జరగకూడదనే చంద్రబాబు ఇప్పట్నుంచి ప్రయత్నాలు ప్రారంభించారు. పార్టీని, నేతల్ని సెట్ రైట్ చేస్తున్నారు. కూటమి పొందిక విషయంలో కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగానే ఉంటున్నారు. అక్కడక్కడ ఒకరిద్దరు కాస్త గీత దాటినా, వెంటనే ఆ తప్పుల్ని సరిదిద్దుతున్నారు. ప్రస్తుతానికి కూటమి కుదురుగానే ఉంది. ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో వేచి చూడాలిఇది జరిగి ఉండాల్సిన పరిణామం కాదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సభలో పీసీబీ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరునూ చంద్రబాబు ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది.

# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా..

### వైరల్ గా మారిన కామెంట్స్

**ఏలూరు, సెప్టెంబర్ 29,** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తున్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు



నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరుతోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమ పార్టీలతో పాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించారన్న విమర్శ ఉంది. అప్పట్లో హై కమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్టు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.నేను పదవిని అడ్డంపెట్టుకుని లంచాలు తీసుకుంటున్నా..దోచుకున్న సొమ్ముతో అభివృద్ధి చేద్దాం అని సిగ్గులేకుండా చెప్తున్నా నేను..

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# కూటమికి దూరమౌతున్న కాపు వర్గం

కాకినాడ, సెప్టెంబర్ 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఏదో ఒక రూపంలో విపక్షానికి కాల కలిసి వస్తుందని భావించి ఉంటారు కానీ.. అందులో టీడీపీ నేత, చంద్రబాబు నాయుడు బామ్మర్ది బాలకృష్ణ రూపంలో తమ పార్టీకి హైప్ వస్తుందని వైసీపీ నేతలు ఊహించి ఉండరు. వైసీపీకి ఎటూ దారి తోచని స్థితిలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్ పార్టీకి ఒక మార్గం చూపినట్లయింది. ఇటీవల నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలతలు ఎత వరకూ పెడతాయో తెలియదు కానీ, వైసీపీకి మాత్రం కొండంత బలం చేకూర్చాయని చెప్పాలి. జగన్ సైకోగాడంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు కొంత బాధ కలిగించవచ్చు కానీ, అదే సమయంలో బాలయ్య చిరంజీవి పై చేసిన కామెంట్లు తమకు కలసి వచ్చేటట్లుగా ఉన్నాయని తెగ ఖుషీ ఫీలవుతున్నారు. గతంలో జగన్ పై చేసిన ఆరోపణలన్నీ ఒక్కసారిగా బాలయ్య తెలిసీ తెలియకుండా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రయోజనం కల్పించాయి. ఎందుకంటే గత ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జగన్ వద్దకు వెళ్లినప్పుడు తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవిని అవమానించారని పదే పదే ఆరోపించారు.జగన్ యాటిట్యూడ్ అదేనని, సాక్షాత్తూ చిరంజీవినే అవమానిస్తే ఇక సామాన్యుల మాటేమిటని ప్రశ్నించారు. కానీ అప్పుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించని చిరంజీవి నేడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కొంత ఘాటుగానే స్పందించారు. జగన్ తనను సాదరంగా ఆహ్వానించారన్నారు. తనను అవమానించలేదని చిరంజీవి చెప్పడంతో వైసీపీకి పవన్ కల్యాణ్ గతంలో చేసిన ఆరోపణలు అబద్ధమని తేలిపోయింది. మరొకవైపు బాలయ్య చేసిన వ్యాఖ్యలతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన నేతలపై కూడా అక్కడ కాపు సామాజికవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ అన్ని మాటలు చిరంజీవిని అన్నప్పటికీ జనసేన మంత్రులు అసెంబ్లీలో ఉండి ఎందుకు ఖండించలేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో రాయలసీమలోని బలిజ సామాజికవర్గం నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, నాగబాబు లు కూడా ఈ విషయంపై స్పందించకపోవడంతో పాటు టీడీపీ ముఖ్య నేతలు కూడా కనీసం ఆ వ్యాఖ్యాలపై చిరంజీవికి అనుకూలంగా కామెంట్స్ చేయకపోవడంపై కాపు సామాజికవర్గం నేతలతో పాటు చిరంజీవి అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. సోషల్ మీడియాలో ఇది కనిపిస్తుంది. అందుకే వైసీపీ తమ అధినేతను సైకో అని అన్నప్పటికీ బాలయ్య చేసిన వ్యాఖ్యలతో వాతావరణం తమకు అనుకూలంగా మారిందన్న లెక్కలు వేసుకుంటున్నారు.

# 5 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు

తిరుమల సెప్టెంబర్ 29, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.10,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో 50 వేల గదులు, 10 వేల హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి, అన్నవరం వంటి ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చడంతో పాటు, బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడమే కాక 100 ఆలయాల్లో టెంట్ సిటీలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని.. రాష్ట్రాన్ని పర్యాటక రంగానికి గమ్యస్థానంగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 103 పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నామని.. రూ.10,600 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. అలానే రానున్న రోజుల్లో 50 వేల గదులు, 10 వేల హోం స్టేలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు.ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రానున్న భవిష్యత్తు అంతా పర్యాటక రంగం మీదనే ఆధారపడి ఉండబోతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2024-29 పర్యాటక విధానం తీసుకొచ్చాం.. రాయితీలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో పర్యాటక రంగంలో ఎకో సిస్టమ్‌ని తీసుకొస్తామని తెలిపారు. ఈ రంగంలోని అన్ని సర్వీసులను కృత్రిమ మేథకు అనుసంధానిస్తామని తెలిపారు. అలానే స్మార్ట్ టూరిజం యాప్‌ను కూడా తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి.. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు



అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా అరకువ్యాలీ, విశాఖ, తిరుపతి, రాయలసీమ, కోనసీమలో ఉన్న హోంస్టేలను వినియోగించుకుని.. ఆ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటక రంగం వల్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు తలసరి ఆదాయం కూడా పెరుగుతాయని చెప్పుకొచ్చారు.అమెరికాలో కేవలం పర్యాటక రంగం వల్ల 2.36 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా.. మన దేశంలో మాత్రం 231 బిలియన్ డాలర్లు మాత్రమే వస్తుంది అన్నారు. ప్రతి రోజు లక్షల మంది తిరుమలకు వస్తున్నారు. అయితే వారు కేవలం దర్శనం చేసుకుని.. ఒక్కరోజు ఉండి వెళ్లి పోతున్నారు. అలా కాకుండా వారు తిరుపతిలోనే కనీసం మూడు రోజులు ఉండేలా కార్యక్రమాలు రూపొందిచబోతున్నాము. అనలానే తిరుపతి, అన్నవరం ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చబోతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో 40 బౌద్ధ స్థలాలు అభివృద్ధి చేయడమే కాక.. 100 ఆలయాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలానే కేంద్ర ప్రభుత్వం 422 కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. వీటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరాన్ని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తయారు చేస్తామని చెప్పుకొచ్చారు.

# ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

## మృతుల్లో ఒకరు మహిళా మావోయిస్టు...

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఘటన ఒక మహిళా మావోయిస్టు సహా ముగ్గురు మావోయిస్టులను భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఛత్తీ?సగఢ్‌లోని అడవుల్లో ఆదివారం జరిగిందీ ఎన్‌కౌంటర్. విశ్వసనీయ సమాచారం మేరకు కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని చింఢ్‌ఖడక్ గ్రామ సమీప కొండలపై మావోయిస్టులు ఉన్నారని కాంకేర్ ఎస్పీ ఇందిరా కల్యాణ్‌కు సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), సరిహద్దు భద్రతా దళం(బీఎ?సఎఫ్), కోబ్రా, ఎస్టీఎఫ్ బలగాలను ఆ కొండ వద్దకు పంపించారు. వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురు కాల్పులు జరిగాయి. మృతులను సీతానది ఏరియా కమిటీ కార్యదర్శి సర్వన్ మడ్కం అలియాస్ విశ్వనాథ్, నగిరి ఏరియా కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ రాకేశ్ హేమ్లా, మెయిన్‌పూర్-నువాపాడ రక్షణ బృందం సభ్యురాలు బసంతి కుంజాం అలియాస్ హిడ్మేగా గుర్తించారు. ఘటనా స్థలంలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతులు ముగ్గురిపై మొత్తంగా రూ.14 లక్షల రివార్డు ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ చెప్పారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతోందన్నారు. ఛత్తీ?సగఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో 252 మంది మావోయిస్టులు మృతి చెందారని, వీరిలో 223 మంది కాంకేర్ జిల్లాతో సహా బస్తర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో చనిపోయారని పేర్కొన్నారు. కాగా, యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా ఆదివారం కేంద్ర బలగాలు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మీదుగా పూజారి కాంకేర్ అడవుల్లోకి ప్రవేశించాయి..



# కూటమిలో కుంపట్లు

తిరుపతి, సెప్టెంబర్ 29, ఆ ఎమ్మెల్యేను వదల బొమ్మాళి అంటూ ఆ మహిళా నేత వెంటాడుతోందా? ఇప్పటికే టీజర్ చూపించిన అమె? ఇప్పుడు ట్రైలర్ సైతం వదలడంతో ఆ నియోజకవర్గ కూటమి నేతల్లో హాట్ హాట్ గా చర్చలు నడుస్తున్నాయా?ఇప్పుడే ఇలా ఉంటే త్వరలోనే అసలు సినిమా చూపిస్తానంటూ ఆమె చెప్పడం వెనుక అంతర్యమెంటి? ఆ నియోజకవర్గంలో అసలు ఏం జరగబోతోంది..వదల బొమ్మాలి అంటూ ఆ ఎమ్మెల్యేను వెంటాడుతున్న ఆ మహిళ నేత ఎవరు? తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పుడు ఓ లేఖ కూటమి నేతలను తెగ భయపెడుతోందట. ఎన్నికల ముందు నుంచే హాట్ హాట్ గా ఈ నియోజకవర్గంలో రాజకీయాలు నడిచాయి. పొత్తులో భాగంగా సీటు ఎవరికి వస్తుందన్న పంచాయితీ.. తెగేదాకా లాగిన కూటమి పార్టీ పెద్దలు..చివరికి టీడీపీకే సీటు కేటాయించడంతో బొజ్జల సుధీర్ రెడ్డి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అంతవరకు బాగానే ఉన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోజు నుంచి కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పరిస్థితి నెలకొంది ముఖ్యంగా టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డికి అప్పటి జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న వినూత కోట దంపతులకు మధ్య తీవ్రస్థాయిలో అంతర్గత విభేదాలు నెలకొన్నాయనేది బహిరంగ రహస్యమే. ఊహించని రీతిలోకారు డ్రైవర్, పీఏ కూడా అయిన రాయుడి హత్య కేసులో వినూత దంపతులు జైలుపాలయ్యారు. తర్వాత పార్టీ సైతం ఆమెను జనసేన నుంచి బహిష్కరించింది..జైలుకు వెళు తున్న సమయంలో రాయుడు హత్యకు,ఇలా జైలు పాలు అవ్వడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వినూత భర్త చంద్రబాబు. కొన్ని రోజుల తర్వాత వినూత బెయిల్ పై బయటికి వచ్చారు.తర్వాత ఆమె ఏం మాట్లాడకపోవడం పోవడంతో ఇక అంతా సద్దుమణిగిందిలే అనుకున్నారు.కానీ తాజాగా శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ ఎంపిక వ్యవహారం మాత్రం జనసేనలో చిచ్చు రేపింది.ఈ దఫా నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వినూత బహిరంగ లేఖ రాసి, ఆయన్ని నిలదీయడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనపై కుట్ర చేసి, జైలుకు పంపడంలో సాయిప్రసాద్ ప్రధాన పాత్ర పోషించారని వినూత రాజకీయ బాంబ్ పేల్చారు. కొట్టే సాయి ప్రసాద్‌కు పదవి ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని,త్వరలో అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తానని ఆమె లేఖ రాసి మరోసారి సంచలనానికి తెరలేపారు. ఆమె ఆవేదన అటు ఉంచితే చివరిలో త్వరలోనే తనకు జరిగిన అన్యాయంపై పూర్తి ఆధారాలతో మీడియా ముందుకు వస్తాను అని ప్రకటించడం శ్రీకాళహస్తి కూటమి నేతల్లో కొందరి నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేసిందట? ఇప్పటికే తాము ఇలా హత్య చేసేంతవరకు వెళ్లడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అని ప్రకటించిన వినూత దంపతులు ఇప్పుడు తాజాగా కొట్టే సాయి సైతం సుధీర్ రెడ్డికి అనుచరుడే అనే లాగా లేఖలో ప్రస్తావించడంపై మరింత చర్చకు దారి తీసింది. రాయుడు ఆడియో మెసేజ్ లు, వీడియోలు, కాల్ డేటా సైతం ఉన్నాయని అంటున్నారట.ఇప్పుడు వాటిని అస్త్రాలుగా ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారని ప్రచారం గట్టిగానే నడుస్తుందట? దీంతో ఎమ్మెల్యే అనుచర్లలోనూ టెన్షన్ మొదలైనట్టుగా సమాచారం? ఒకవేళ ఆమె గనుక వదల బొమ్మాలి అంటూ సుధీర్ రెడ్డికి సంబంధించిన వ్యవహారంపై తగిన ఆధారాలతో ముందుకు వస్తే ఏంటని చర్చలు శ్రీకాళహస్తి పొలిటికల్ సర్కిల్లో హాట్ హాట్ గా మారాయట. ఒకవేళ అదే జరిగితే మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కాళహస్తి కూటమినేతల వ్యవహారం చర్చగా మారే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట పార్టీ సీనియర్ నేతలు.

# అక్రమంగా ఆవుల రవాణా

## పట్టుకున్న హిందూ సంఘాలు

ఏలూరుఅక్రమంగా ఆవులను తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏలూరు జాతీయ రహదారిలో పట్టుకున్నారు. ఏలూరు ఆశ్రమం రోడ్డులోని పాలగుడం వంతెన వద్ద ఈ కంటైనర్ను ఆపి హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తనిఖీచేయుగా వారు ఆవులను గుర్తించమని తెలిపారు కంటైనర్లు పోలీస్ స్టేషన్కు అప్పగిస్తున్నామని కూడా వారు స్పష్టం చేశారు

## త్రివేణి సంగమం వద్ద పెరుగుతున్న ప్రవాహం

భూపాలపల్లిభూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువనున్న ప్రాజెక్టుల నుంచి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడంతో భారీగా వరద వచ్చి చేరుతోంది. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీకి వరద పెరిగింది. పై నుంచి 10,07,530 క్యూసెక్కుల ప్రవాహం రావడంతో 85 గేట్లు తెరిచి, అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 12.070 మీటర్ల మేర ప్రవాహం నమోదైంది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి కాటారం మండల కేంద్రంలో మహాదేవపూర్-కాటారం జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. సబ్ స్టేషన్ పల్లికి చెందిన మల్లేష్ అనే యువకుడు నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా మల్లేష్ ను భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

## కరివేపాకు కోసం వెళ్లిన మహిళకు పాముకాటు

అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఎస్ రాయవరం మండలం పెద ఉప్పలంలో ఓ మహిళ పాము కాటుకు గురై మరణించింది. పెరట్లో కరివేపాకు కోస్తుండగా పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పార్వతి మృతి చెందింది. ఈ ఘటనతో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా పెరుగుతున్న వరద

విజయవాడప్రకాశం బ్యారేజీకి వరద పోటు భారీగా పెరుగుతుంది. ప్రకాశం బ్యారేజ్ ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 6.81 లక్షల క్యూసెక్కులు. 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి వరద నీరు విడుదల చేస్తున్నారు. విజయవాడ బెర్మాపార్క్ వద్ద టూరిజం సిబ్బంది అప్రమత్తమయ్యారు. పర్యాటకశాఖ బోట్లు తాళ్లతో కట్టేసారు. నదీపరివాహక ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు. ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరికను జలవనరుల శాఖ అధికారులు జారీ చేసారు. లోతట్టు గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన పోలీసు అధికారులు

కైకలూరుఈనెల 5వ తేదీన వినాయక నిమజ్జన ఉత్సవాల లో భాగంగా కైకలూరు టౌన్ పరిధిలో దాన గూడెం గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య ఒక సామాజిక వర్గం దళితులపై దాడికి పాల్పడింది ఈ ఘటనపై ఈనెల 26వ తేదీన కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు స్పందించి ప్రస్తుత ఎమ్మెల్యే విఆర్ను పంపారని విలేకరుల సమావేశంలో తెలిపారు. సదరు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంపై ఏలూరు జిల్లా పోలీసుల సంక్షేమ సంఘం సోమవారం స్పందించింది ఈ మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు సంక్షేమ సంఘం నాయకులు అధ్యక్షుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కైకలూరు టౌన్ పరిధిలో దాన గూడెం లో జరిగిన ఘటనపై కైకలూరు మాజీ ఎమ్మెల్యే డిఎస్ఆర్ పోలీసులపై చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వెంటనే ఈ వ్యాఖ్యలపై డిఎస్ఆర్ స్పందించి ఏలూరు జిల్లా పోలీసులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏలూరు జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక మాజీ ఎమ్మెల్యే స్థాయి రాజకీయ నాయకులు దూలం నాగేశ్వరరావు పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదని ఆయన అన్నారు. పోలీసులకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని మరో మారు వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సేనం రమేష్, ట్రెజరర్ బందారు నాని పాల్గొన్నారు

# 42శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం

మేము ఎంతో మాకు అంతా వాటా అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన

మేము ఎవరికి వ్యతిరేకం కాదు...ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదు

42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దు

మంత్రి వాకిటి శ్రీహరి హెచ్చరిక




హైదరాబాద్ సెప్టెంబర్ 29 :42శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం అని,మేము ఎంతో మాకు అంతా వాటా అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.సోమవారం గాంధి భవన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాట్లాడారు.కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి అని నిర్ణయించామన్నారు.మేము ఎవరికి వ్యతిరేకం కాదు...ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదన్నరు.రాష్ట్రప్రజలందరికి బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా కంటే ముందే బిసి బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందిమాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరంవాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలో ఇంకా రావాలి కానీ కుదించుకొని 42శాతం రావాలి అని అడుగుతున్నాంఅన్ని పార్టీల బీసీ నాయకులకు నేను కోరుతున్నాను పార్టీ మెప్పుకోసం,నాయకుల మెప్పు కోసం ఎవరు మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దుఇది న్యాయపరమైన కోరిక....రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారు...అని రాహుల్ గాంధీ ఎవరు ఎంతో వారి అంతా వాటా రిజర్వేషన్లు అన్నారుజయలలిత బిసి రిజర్వేషన్ల పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదు.రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలి అంతేకాని మీరే హామీ ఇచ్చారు....మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశాం....ఇప్పుడు కేంద్రం చేయాలి అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారు....అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పాం...అవేమీ చేయకుండా బిజెపి నాయకులు కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తున్నారు దయచేసి అన్ని వర్గాలను కోరుతున్నానుబీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది....దయచేసి అన్ని వర్గాలు సహకరించాలి 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దు

# కొత్తచెరువులో రెండు కోట్ల రూపాయలతో రోడ్డు వైన్డింగ్ పనులకు శ్రీకారం

కొత్తచెరువు రోడ్లకు మహర్దశ

మార్కెట్ యార్డ్ నుంచి సందీప్ థియేటర్ వరకు నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలో ప్రధాన రహదారి అయిన పుట్టపర్తి ధర్మవరం రోడ్డు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తచెరువు ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, గారి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి



రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరి చేయించి తక్షణమే పనులు చేపట్టాలని వెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు వైండింగ్ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర టిడిపి నాయకులు సాలగ్ గారి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాధవి, భాగ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కొత్తచెరువు చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, మరియు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం కార్పొరేషన్లో వాటర్ పిట్టర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

గుంటూరు కార్పొరేషన్ లో మహిళా కార్మికురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన కార్పొరేటర్ పై చర్యలు చేపట్టాలి.

బద్వేలు అనంతపురం, గుంటూరు నగరపాలక సంస్థలలో కార్మికుల పైన జరిగిన సంఘటనలను నిరసిస్తూ ఏ.పి మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగం, వాటర్ సెక్షన్ లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న గౌరీ శంకర్ పైన లేనిపోని నిందలు మోపి అతని విధుల నుండి తొలగించాలని కుట్ర చేస్తున్న ఇంజనీరింగ్ అధికారుల తీరు సరైంది కాదని, గౌరీ శంకర్ కార్మికుల పక్షాన నిరంతరం గళం విప్పుతూ కార్మికుల సమస్యలను నిరంతరం నిరసనల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే అతను చేస్తున్న పెద్ద నేరంగా అధికారులు భావిస్తున్నారని, అధికారులు చేసిన తప్పులకు కార్మికుని బాధ్యున్ని చేసి, అక్రమ కేసు బనాయించడం సరైనది కాదని, కిందిస్థాయి ఉద్యోగి ఏదైనా పొరపాట్లు చేస్తే పై అధికారులు పరిపాలనాపరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకుండా కార్మికులపై కక్ష పూర్వక ధోరణిలో పోలీసు కేసు నమోదు చేయించడం అనైతిక చర్యని అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని హితవు పలికారు. అలాగే సెప్టెంబర్ 25వ తేదీ నాడు గుంటూరు తూర్పు నియోజకవర్గం, గుంటూరు నగరపాలక సంస్థ 13వ డివిజన్లో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికురాలు దేవర పద్మపై సదరు డివిజన్ జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు దాడి చేయడమే కాకుండా అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడిన కార్పొరేటర్ ని పదవి నుండి బర్తరఫ్ చేసి, దళిత మహిళా కార్మికురాలిపై కులం పేరుతో దూషించినందుకు అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికురాలిపై దాడి చేసిన జనసేన కార్పొరేటర్ ను జనసేన పార్టీ నుంచి బహిష్కరించి పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని పార్టీ వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరుతూ మహిళా కార్మికులపై ఇలాంటి ఘటనలను పునరావతం కాకుండా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని పై రెండు సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారించి బాధిత కార్మికులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని లేని పక్షంలో బాధిత కార్మికుల కు న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి,ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,కార్యదర్శి నేలటూరి పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు తేళ్ల రాముర్తి,దియ్యాల వాసు,గంటా ఓబులమ్మ,దియ్యాల మరియమ్మ పాల్గొన్నారు.



## అక్టోబర్‌లో కానిస్టేబుల్



వరుణ్‌సందేశ్, మధులిక వారణాసి జంటగా నటిస్తున్న చిత్రం 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న విడుదలకానుంది. ఈ సినిమాలో ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ పాడిన పాటను ఇటీవల పీపుల్ స్టార్ ఆర్.నారాయణమూర్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..సమాజ రక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని, చట్టాన్ని కాపాడుతూ నిజాయితీగా పనిచేసే పోలీసులు అందరికి స్ఫూర్తినిస్తారని, అలాంటి కానిస్టేబుల్ కథతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. దాదాపు 500 థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని, నైజాంలో ఏషియన్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలవుతున్నదని నిర్మాత బలగం జగదీష్ తెలిపారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్నందిస్తున్నారు.

## రెమ్యునరేషన్ ఎంతో తెలుసా

దశాబ్ద కాలంలో రష్మిక మందన్న స్టార్ హీరోయిన్ గా ఎదగడమే కాకుండా, దేశ వ్యాప్తంగా తనకంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ ను, తనకంటూ ఫిల్మ్ మార్కెట్ ను ఏర్పాటు చేసుకుంది. ప్రస్తుతం రష్మిక మందన్న భారీ చిత్రాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే రష్మిక మందన్న బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. గుడ్ బై అనే చిత్రంతో కరోనా తర్వాత బాలీవుడ్ లో అడుగుపెట్టింది. కేవలం 3 ఏళ్లలోనే బాలీవుడ్ లో రష్మిక మందన్న స్టార్ హీరోయిన్ గా మారి వరుస ప్రాజెక్ట్స్ ను అందుకుంటోంది. ఇప్పటికే యానిమల్, ఛావా, సికిందర్ వంటి చిత్రాలతో భారీ విజయాన్ని సాధించింది. ఈ 3 ఏళ్లలో బాక్సాఫీస్ వద్ద రూ.2500 కోట్ల వరకు వసూళ్లు ాదుకున్న హీరోయిన్ గా రికార్డు క్రియేట్ ఇండియాతో పాటు ఓవర్సీస్ లో పిన పుష్ప 2 చిత్రానికి దగ్గర దగ్గర ుందన్న రూ.10 కోట్ల వరకు ం అందుకున్నారని రిపోర్ట్ లు న్నాయి. కాగా బాలీవుడ్ లో తాజాగా థామా అనే చిత్రానికి మాత్రం రష్మిక అందులో సగం కూడా షన్‌గా పొందలేని బాలీవుడ్ సినీ ం వెల్లడిస్తున్నారు. హిందీ భాషలో మందన్న నుంచి థియేటర్లలోకి ్న్న చిత్రం థామా. ఈ సినిమాలో ఋిన్ గా నటించేందుకు రష్మిక మందన్న ం రూ.4 కోట్ల పారితోషికం మాత్రమే ుకున్నారని తెలుస్తోంది. కాగా తాజాగా రొమాంటిక్ సాంగ్ ను విడుదల చేశారు. ది అచ్చు స్పెషల్ సాంగ్ లాగానే ఉంది. ంతలా గ్లామర్ ఒళకబోసి, మరోవైపు లీడ్ లో నటించినప్పటికీ రష్మిక మందన్న ఇంత తక్కువ పారితోషికం తీసుకోవడం ఏంటని చర్చ కొనసాగుతోంది. ప్రస్తుతం రష్మిక మందన్న తుమ్ మేరే నా హుయే సాంగ్ యూట్యూబ్, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.



## హైలెస్సో షూటింగ్ షురూ

జబర్దస్త్ ఫేమ్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'హైలెస్సో' సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రసన్నకుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వజ్ర వారాహి సినిమాస్ పతాకంపై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి వి.వి.వినాయక్ క్లాప్‌నివ్వగా, మెహర్ రమేష్ కెమెరా స్విఛాన్ చేశారు. హీరో నిఖిల్ టైటిల్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. గ్రామీణ నేపథ్యంలో మైథలాజికల్ టచ్‌తో సాగే చిత్రమిదని టైటిల్ పోస్టర్‌ను బట్టి అర్థమవుతున్నది. దేవతాశక్తి, త్యాగం, ఘర్షణలకు సంకేతంగా పోస్టర్ కనిపిస్తున్నది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. నటాషాసింగ్, నక్ష శరణ్, అక్షరగౌడ, శివాజీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనుదీప్ దేవ్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, దర్శకత్వం: ప్రసన్నకుమార్ కోట.



## ఏఏ 22 కోసం జపాన్ కొరియోగ్రాఫర్



అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీపికా పదుకోన్ కథానాయిక. 'పుష్ప-2' వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. 'ఏఏ 22' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ముంబయిలో కీలక షెడ్యూల్ ముగిసింది. త్వరలో అబుదాబిలో కొత్త షెడ్యూల్‌ను మొదలుపెట్టబోతున్నారని సమాచారం.పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిదని, ఇందులో అల్లు అర్జున్ పాత్ర భిన్న కోణాల్లో సాగుతుందని చెబుతున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్ నిపుణులు పనిచేస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యతనిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిస్తున్నారు.తాజాగా ఈ సినిమాలో జపనీస్-బ్రిటీష్ కొరియోగ్రాఫర్ హొకుటో కొనిషి భాగం కానున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్‌తో తీసుకున్న ఫొటోలను ఆయన తన సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. 'భారతీయ సినిమాకు పనిచేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. నా కల తీరింది. నెలరోజులు ఈ టీమ్‌తో పనిచేశా. ఎవరూ ఊహించని కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమా రానుంది' అంటూ హొకుటో కొనిషి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సినిమాలో డ్యాన్స్‌కు చాలా ప్రాధాన్యం ఉంటుందని, ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ నిర్దేశకత్వంలో అల్లు అర్జున్ డ్యాన్స్‌ల్లో అదరగొట్టబోతున్నాడని అభిమానులు ఖుషీ అవుతున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది.

## చరిత్ర నేపథ్యంలో గత వైభవ



అషికా రంగనాథ్, ఎస్ఎస్ దుశ్యంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కన్నడ ఫాంటసీ డ్రామా 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 14న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ నేపథ్యంలో సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. చరిత్ర, పురాణాల నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా సాగింది. నాయకానాయికల పర్‌ఫార్మెన్స్ ప్రధానాకర్షణగా నిలిచింది. భారతీయ పురాణాల ఆధారంగా తయారుచేసుకున్న వినూత్నమైన కథ ఇదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి జూదా సాంధి సంగీత దర్శకుడు. 'నా సామిరంగా' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది కన్నడ భామ అషికా రంగనాథ్. ప్రస్తుతం ఆమె తెలుగులో చిరంజీవి సరసన 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## ఆ పాత్రను వదులుకుందా..?

బాలీవుడ్‌లో నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ ఇతిహాస చిత్రం రామాయణ. దాదాపు రూ.4వేలకోట్లకుపైగా బడ్జెట్‌తో ఈ తెరకెక్కిస్తున్నారు. అయితే, ఈ మూవీ విషయంలో తనపై వచ్చిన రూమర్స్‌పై కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి స్పందించింది. ఈ మూవీలో సీతపాత్ర కోసం తాను ఆడిషన్ ఇచ్చానని.. హీరోయిన్‌గా మాత్ర ఎంపిక కాలేదని క్లారిటీ ఇచ్చింది. అయితే, ఆ మూవీ కోసం తనకు బాలీవుడ్ నుంచి అవకాశం రావడమే గొప్ప విషయమని చెప్పింది. ప్రస్తుతం తెలుగులో కన్నడ సోయగం 'తెలుసు కదా' మూవీలో నటిస్తున్నది. శ్రీనిధికి ఇది తెలుగులో రెండో చిత్రం. ఈ మూవీలో సిద్దు జొన్నలగడ్డతో జతకడుతున్నది. ఈ మూవీలో మరో హీరియన్‌గా రాశీఖన్న నటిస్తుంది. రొమాంటిక్ డ్రామా మూవీకి నీరజ కోన దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. ఈ మూవీ అక్టోబర్‌లో విడుదల కానున్నది. ఈ మూవీలో ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వాస్తవానికి కేజీఎఫ్ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాల్లో యష్‌కు జోడీగా నటించిన విషయం తెలిసిందే. అయితే, రామాయణ మూవీలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. రావణుడిగా యష్ కనిపించనున్నాడు. యష్‌తో నటించి మళ్లీ రావణుడు, సీతగా కనిపిస్తే అభిమానులు జీర్ణించుకోలేదని.. దాంతో శ్రీనిధి శెట్టి సీత పాత్ర చేసేందుకు ఒప్పుకోలేదని ప్రచారం జరిగింది. తాజాగా ఈ విషయంలో కన్నడ బ్యూటీ క్లారిటీ ఇచ్చింది.

Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 8096660656